# టైమ్స్ ఆఫ్ వార్త

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలుగు దినపత్రిక

తెలంగాణ | ఆదివారం, 18 - ఆగష్టు - 2024 | సంపుటి : 16 | సంచిక : 24 | పేజీలు 09 | వెల : 6/-


## యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ పేరిట ఏర్పాటు

# క్రీడల వర్సిటీ!

- హకీంపేట లేదా గచ్చిబౌలిలో స్థల పరిశీలన
- ఫ్యూచర్ సిటీలో అంతర్జాతీయ ప్రమాణాలతో
- 12 అకాడమీలు.. సైన్స్, మెడిసిన్ సెంటర్లు
- వెల్లడించిన సీఎం..
- త్వరలో దక్షిణ కొరియా స్పోర్ట్స్ వర్సిటీతో ఒప్పందం



**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :** రాష్ట్రంలోని యువతలో నైపుణ్యాలు పెంచి.. ప్రైవేటు రంగంలో ఉద్యోగాల సాధన కోసం ఇటీవలే యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీకి శంకుస్థాపన చేసిన ప్రభుత్వం.. క్రీడలపైనా ప్రత్యేకంగా దృష్టి సారించింది. స్కిల్స్ యూనివర్సిటీ తరహాలోనే స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తామని ప్రకటించింది. దీనికి కూడా యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీగా నామకరణం చేసింది. గచ్చిబౌలి స్పోర్ట్స్ అకాడమీ లేదా హాకీంపేట స్పోర్ట్స్ స్కూల్‌లో దీనిని ఏర్పాటుచేసే అవకాశం ఉంది. కాగా, అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మించాలని భావిస్తున్న ఫ్యూచర్ సిటీ (ఫోర్త్‌సిటీ)లోని స్పోర్ట్స్ హబ్‌లో దాదాపు 12 క్రీడల అకాడమీలను నెలకొల్పాలని ప్రభుత్వం భావిస్తోంది. వీటిలో అంతర్జాతీయ స్థాయి అధునాతన సదుపాయాలు ఉంటాయి. ఈ స్పోర్ట్స్ హబ్‌లో స్పోర్ట్స్ సైన్స్ సెంటర్, స్పోర్ట్స్ మెడిసిన్ సెంటర్ కూడా ఉంటాయి. ఈ విషయాన్ని స్వయంగా సీఎం రేవంత్ ప్రకటించారు. ఇటీవల ముగిసిన పారిస్ ఒలింపిక్స్‌లో భారత్ ఒక్క బంగారు పతకం కూడా సాధించని విషయం తెలిసిందే. ఒక రజతం, ఐదు కాంస్యాలు.. 6 పతకాలతో భారత్ 71వ స్థానంలో నిలవడంపై ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. రాష్ట్రంలో ఏర్పాటు చేయబోతున్న స్పోర్ట్స్ యునివర్సిటీకి సంబంధించిన పూర్తి వివరాలను ఆయనకు ఎక్స్‌లో వివరించారు. ఆ తర్వాత అవే వివరాలతో సీఎం కార్యాలయం ప్రకటన విడుదల చేసింది. వర్సిటీ ఏర్పాటుకు అనువైన స్థలంగా ప్రస్తుతం హాకీంపేటలో ఉన్న స్పోర్ట్స్ స్కూల్ లేదా గచ్చిబౌలిలోని స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లను పరిశీలిస్తున్నారు. సదరు క్యాంప్‌సను ఒలింపిక్స్ స్థాయి అంతర్జాతీయ

మిగతా 9లో..

# గద్దె దిగాల్సింది రేవంతే

- రుణమాఫీ చేయడంలో పూర్తిగా విఫలం
- 25 లక్షల మంది రైతులకు ఎగనామం
- రైతులను మోసం చేసి దైవ ద్రోహం
- మరో రైతాంగ ఉద్యమానికి బీఆర్ఎస్ శ్రీకారం
- మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు

**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :** రుణమాఫీ చేయడంలో విఫలమైన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాజీనామా చేయాలని మాజీ మంత్రి తన్నీరు హరీశ్ రావు డిమాండ్ చేశారు. డిసెంబర్ 9న చేస్తామని చెప్పి.. పంద్రాగస్టుకు వాయిదా వేసి ఇప్పటికీ పూర్తి స్థాయిలో చేయలేదని మండిపడ్డారు. శనివారం తెలంగాణ భవన్‌లో ఎమ్మెల్యేలు పల్లా రాజేశ్వర్‌రెడ్డి, కొత్త ప్రభాకర్‌రెడ్డి, చింత ప్రభాకర్, కాలేరు వెంకటేశ్, బండారు లక్ష్మారెడ్డి, మాణిక్‌రావు, పాడి కౌశిక్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డితో కలిసి మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులందరికీ రుణమాఫీ అయిందని రాష్ట్రంలో ఏ గ్రామంలోనైనా నిరూపించాలని, తాను ఎక్కడికైనా, ఎప్పుడైనా రావడానికి సిద్ధంగా ఉన్నానని ప్రకటించారు. రుణమాఫీపై ప్రభుత్వం శ్వేతపత్రం ప్రకటించాలని డిమాండ్ చేశారు. రైతులనే కాదు దేవుళ్లను మోసం చేసిన ఘనత రేవంత్‌రెడ్డిది విమర్శించారు. తనకు రాజీనామాలు కొత్త కాదని, రెండు సార్లు ఎమ్మెల్యే పదవికి, ఒకసారి మంత్రి పదవికి రాజీనామా చేసిన చరిత్ర తనదని, ఓడిపోతే రాజకీయ సన్యాసం తీసుకుంటానని చెప్పి పారిపోయిన చరిత్ర రేవంత్‌ది అని విమర్శలు చేశారు.

### 25 లక్షల మందికి ఎగనామం

అసెంబ్లీ ఎన్నికల సమయంలో డిసెంబర్ 9న సోనియాగాంధీ



పుట్టిన రోజు కానుకగా రూ. 40 వేల కోట్లు ఏకకాలంలో చేస్తానని చెప్పాడని, పార్లమెంట్ ఎన్నికల్లో దేవుళ్ల మీద ఒట్టు పెట్టి పంద్రాగస్టుకు 31వేల కోట్లు చేస్తానని, బడ్జెట్‌లో 26 వేల కోట్లు మాత్రమే పెట్టారని హరీశ్‌రావు చెప్పారు. అసెంబ్లీలో రుణమాఫీ, రైతు భరోసా మీద చర్చ పెట్టాలని పట్టుపట్టినా ముఖం చాటేసి పారిపోయిందని విమర్శించారు. పంద్రాగస్టుకు రుణమాఫీ అయిపోయిందని ప్రకటిస్తే.. లెకలు చూస్తే కేవలం 17 వేల కోట్లు మాత్రమే తేలిందన్నారు. పార్లమెంట్ ఎన్నికలప్పుడు రైతుల సంఖ్య 47 లక్షలు అని చెప్పి 22 లక్షల మంది రైతులకు మాత్రమే చేశారని, సుమారు 25 లక్షల మంది రైతులకు ఎగనామం పెట్టినట్టు రికార్డులే చెబుతున్నాయని మండిపడ్డారు.

### మాట తప్పేటోడిని కాదు

రుణమాఫీ చేసిన, రాజీనామా అని రంకెలేస్తున్న రేవంత్‌రెడ్డి.. ఆగస్టు15లోపు రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ చేసి, ఆరు గ్యారెంటీల్లోని 13 హామీలను సంపూర్ణంగా నెరవేరిస్తే తాను రాజీనామాకు సిద్ధమని ఆనాడు ప్రకటించానని హరీశ్‌రావు గుర్తు చేశారు. ఒకవైపు రైతుబంధు రాక, మరోవైపు రుణమాఫీ చెయ్యక రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా

మిగతా 9లో..

# డ్రగ్స్ రహిత తెలంగాణే లక్ష్యం

- మాదక ద్రవ్యాలు వాడితే జీవితం నాశనం
- కాలేజీల్లో ర్యాగింగ్‌కు పాల్పడితే క్రిమినల్ చర్యలు
- మత్తు పదార్థాలకు బానిసలైతే తల్లిదండ్రులు మా దృష్టికి తేవాలి : డీజీపీ జితేందర్
- ర్యాగింగ్ నిరోధానికి వారంలో టోల్‌ఫ్రీ నెంబర్
- కాలేజీల్లోనూ డ్రగ్స్ నివారణకు ప్రహరీ క్లబ్‌లు



**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :** డ్రగ్స్ రహిత తెలంగాణే ప్రభుత్వ లక్ష్యమని డీజీపీ డాక్టర్ జితేందర్ అన్నారు. మాదక ద్రవ్యాల కట్టడికి రాష్ట్ర ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకుంటోందనీ, అందుకోసం దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఆంటీ నార్కోటిక్ బ్యూరోను ఏర్పాటు చేసిందన్నారు. డ్రగ్స్ వాడితే జీవితం నాశనమవుతుందని చెప్పారు. మాదక ద్రవ్యాలకు దూరంగా ఉంటేనే జీవితంలో సంతోషంగా ఉంటారని అన్నారు. తెలంగాణ ఉన్నత విద్యామండలి (టీజీసీహెచ్ఈ) ఆధ్వర్యంలో శనివారం హైదరాబాద్‌లోని జేఎన్ఏఎఫ్ఏయూలో 'మాదకద్రవ్యాల దుర్వినియోగం- ర్యాగింగ్ వ్యతిరేకత' అనే అంశంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. డ్రగ్స్ నివారణ, ర్యాగింగ్ నిరోధానికి సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. 'మాదక ద్రవ్యాలకు దూరంగా ఉంటాను, మంచి సమాజాన్ని నిర్మించడానికి కృషి చేస్తాను. తెలంగాణ రాష్ట్రానికి మేలు కలిగేలా ప్రవర్తిస్తాను' అని విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం అందరితో ప్రమాణం చేయించారు. తెలంగాణ ముఖ్యఅతిథిగా పాల్గొన్న జితేందర్ మాట్లాడుతూ ర్యాగింగ్‌పై నిషేధం ఉందన్నారు. కాలేజీల్లో విద్యార్థులు ర్యాగింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామనీ, క్రిమినల్ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కాలేజీ నుంచి సస్పెన్షన్ చేస్తారని అన్నారు. ఇది కొందరికి సరదా కావొచ్చు, కానీ చాలా మంది విద్యార్థులు సున్నితంగా ఉంటారని వివరించారు. ర్యాగింగ్‌కు గురైన విద్యార్థుల్లో చదువు ఆపేసినవాళ్లు, ఆత్మహత్యలకు పాల్పడిన వాళ్లున్నారని గుర్తు చేశారు. కాలేజీల్లో ర్యాగింగ్ నిరోధక కమిటీలున్నాయని చెప్పారు. ఏదో ఒక రోజు పోలీసులకు దొరికితే జీవితం ప్రశ్నార్థకమవుతుందని తెలిపారు. డ్రగ్స్ వినియోగం మంచిది కాదన్నారు. మాదక ద్రవ్యాలను సరఫరా చేసే వారికి ఇది వ్యాపారమనీ, సామాన్యులు ఆ ఊబిలోకి దిగుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కొన్ని దేశాలు డ్రగ్స్ వినియోగానికి అనుమతి ఇస్తున్నాయనీ, భారత్‌లో ఎందుకివ్వొద్దంటూ కొందరు వితండవాదం చేస్తున్నారన్నారు.

మిగతా 9లో..

# రేవంత్ బీజేపీలో చేరడం ఖాయం!

- రేవంత్ బీజేపీలో చేరడం ఖాయం!
- త్వరలోనే కమలం గూటికి
- 40% మందికి కూడా రుణమాఫీ కాలేదు
- వివరాలు సేకరించి ఉద్యమం చేపడతాం
- మీడియాతో ఇష్టాగోష్ఠిలో కేటీఆర్

**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :** సీఎం రేవంత్‌రెడ్డి త్వరలోనే తన బృందంతో కలిసి బీజేపీలో చేరతారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ అన్నారు. రేవంత్ తదుపరి రాజకీయ మజిలీ బీజేపీతోనేనని చెప్పారు. ముఖ్యమంత్రే పార్టీ మారి.. కొత్త చరిత్రకు నాంది పలుకుతారేమోనన్నారు. తాను పుట్టింది బీజేపీలోనే.. చివరి రాజకీయ ప్రస్థానం కూడా బీజేపీతోనే ముగుస్తుందంటూ ప్రధాని మోదీతో, అమిత్‌షాతో రేవంత్ చెప్పారని తెలిపారు. కాషాయ జెండాతోనే ఏబీవీపీలో రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించానని, అదే జెండా కప్పుకొని చనిపోతానని మోదీతో చెప్పినమాట వాస్తవమో, కాదో రేవంత్ స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. శనివారం తెలంగాణ భవన్‌లో మీడియాతో కేటీఆర్ ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. రైతులకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేశామని ప్రభుత్వం చెబుతోందని, కానీ.. 40% మంది రైతులకు



కూడా మాఫీ కాలేదన్నారు. సోమ లేదా మంగళవారం నుంచి రుణ మాఫీ పొందని వారి వివరాలు సేకరిస్తామని, అనంతరం కలెక్టర్ నుంచి రాష్ట్రస్థాయిలో మంత్రులు, సీఎం వరకు వినతులు అందజేస్తామని చెప్పా రు. అప్పటికీ మాఫీ చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేపడతామని, అవసరమైతే రైతాంగ ఉద్యమానికి శ్రీకారం చుడతామని ప్రకటించారు.

### ప్రభుత్వ ఆస్తులపై దాడులు దేనికి సంకేతం?

సిద్ధిపేటలో హరీశ్‌రావు క్యాంపు కార్యాలయంపై దాడి ఘటనపై కేటీఆర్ స్పందిస్తూ.. ప్రభుత్వంలో ఉన్నవారే ప్రభుత్వ ఆస్తులపై దాడులు చేయించడం దేనికి సంకేతమని ప్రశ్నించారు. ఈ దాడికి పాల్పడిన వారిపై ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం బాధాకరమన్నారు. ముఖ్యమంత్రికి చెందిన ఓ మీడి యా సంస్థ ఆలిండియా సర్వీస్‌లో ఉన్న అధికారుల వద్దకు వెళ్లి.. వారిపై దాడి చేసేలా వ్యవహరిస్తోందని, ఇది ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. కాగా, తమ ప్రభుత్వ హయాంలో లక్ష ఉద్యోగాల కల్పనతో ప్లాంటు నెలకొల్పేలా ఫాక్స్‌కాన్ కంపె నీ ఒప్పందం కుదుర్చుకుందని కేటీఆర్ తెలిపారు. అయితే ఇప్పుడు ఆ కంపెనీ 40 వేల ఉద్యోగాలతో బెంగళూరులో క్యాం పస్ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించిందన్నారు. ఫాక్స్‌కాన్ పెట్టుబడులు, విస్తరణపై నిజానిజాలను ప్రభు త్వం బయటపెట్టాలని డిమాండ్ చేశారు. కాగా, ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం చేస్తున్న మహిళల పట్ల అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారంటూ రాష్ట్ర మహిళా కమిషన్ నోటీసులు జారీ చేసిన నేపథ్యంలో ఈ నెల 24న కమిషన్ ఎదుట హాజరవుతానని కేటీఆర్ చె ప్పారు. రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న ఘటనల వివరాలను కమిషన్‌కు అందజేస్తాని తెలిపారు.

# నిలిచిన వైద్యం

- కోల్‌కతా ఘటనపై దేశవ్యాప్త సమ్మె.. అత్యవసర సేవలకు మినహాయింపు
- పలు నగరాలలో భగ్గుమన్న నిరసనలు.. జత కలిసిన ప్రయివేటు వైద్య సిబ్బంది
- న్యాయం జరగాల్సిందేనంటూ నినాదాలు

**న్యూఢిల్లీ :** కోల్‌కతాలోని ఆర్జీ కార్ వైద్య కళాశాల ఆస్పత్రిలో తమ సహచరురాలిపై పైశాచికంగా లైంగికదాడికి పాల్పడి, హత్య చేసిన ఘటనను దేశవ్యాప్తంగా వైద్యులు, వైద్య సిబ్బంది తీవ్రంగా నిరసించారు. తమ సహచరురాలికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం 24 గంటల నిరసన చేపట్టారు. దీంతో దేశంలోని పలు ప్రాంతాలలో వైద్య సేవలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఈ నెల 9న పోస్ట్ గ్రాడ్యుయేట్ వైద్య విద్యార్థినిపై లైంగికదాడికి పాల్పడి, ఆమెను హత్య చేసిన ఘటన వైద్య సిబ్బందిలో పెద్ద ఎత్తున ఆగ్రహాన్ని కలిగించింది. ఈ అమానుషాన్ని నిరసిస్తూ శనివారం ఉదయం 6 గంటల నుంచి అత్యవసర సేవలు మినహా మిగిలిన అన్ని సేవలనూ నిలిపివేయాలని, ప్రదర్శనలు నిర్వహించాలని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) పిలుపునిచ్చింది. ఆదివారం ఉదయం 6 గంటల వరకూ ఈ




నిరసన కార్యక్రమం కొనసాగుతుంది. ఐఎంఏ గురువారం ప్రభుత్వం ముందు ఐదు డిమాండ్లను ఉంచింది. ప్రధానంగా రెసిడెన్షియల్ వైద్యుల పని, జీవన పరిస్థితులను సమూలంగా మార్చేయాలని, పని ప్రదేశంలో వైద్య సిబ్బందిపై హింస జరగకుండా నివారించేందుకు కేంద్ర చట్టాన్ని తీసుకురావాలని కోరింది.



జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
ఆదివారం,
18-08-2024


## ధ్వజ స్తంభన ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి



**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**
బాన్సువాడ నియోజకవర్గం కోటగిరి మండల కేంద్రంలోని పెద్ద హనుమాన్ మందిరంలో శనివారం జరిగిన ద్వజస్థంభ ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొన్న మాజీ శాసన సభాపతి, మాజీ మంత్రి,బాన్సువాడ నియోజక వర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాలరాజు, మాజీ డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి. పైడి ఎల్లారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆద్వర్యంలో ఆలయంలో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించిన పోచారం, అతిధులు. ఈ కార్యక్రమాలలో పాల్గొన్న స్థానిక ప్రజాప్రతినిధులు,నాయకులు,భక్తులు, గ్రామస్తులు,పాల్గొన్నారు.

## మంగలి రాజు కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే ఎండాల లక్ష్మీనారాయణ

**టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:**
బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ కార్యకర్త మంగలి రాజు మొన్న చనిపోతే ఆ విషయం తెలిసినా బైసబ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు యెండల లక్ష్మీనారాయణ కార్యకర్త కుటుంబాన్ని శని వారం పరామర్శించి ఓదార్చి, వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి, వారి కుటుంబానికి బీజేపీ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ అసెంబ్లీ కన్వీనర్లు చిదురా సాయిలు ,గుడు గుట్ల శ్రీనివాస్ గుప్తా తోపాటు కార్యకర్త వెంకట్, మంగలి రాజు కుటుంబ సభ్యులు, తదితరులు, పాల్గొన్నారు.



## శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొనాలని ఎమ్మెల్యే పోచారంకి ఆహ్వానం పలికిన ఇస్కాన్ ప్రతినిధుల బృందం



**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**
శ్రీకృష్ణ జన్మాష్టమి పురస్కరించుకొని వివిధ పాఠశాలలో ఇస్కాన్ బాన్సువాడ సత్సంగమా ఆధ్వర్యంలో వివిధ పోటీలు నిర్వహించబడును. పోటీలలో గెలుపొందిన వారికి మొదటి, రెండవ, మూడవ బహుమతులు ఇవ్వబడును సెప్టెంబర్ నాలుగో తారీఖు బుధవారం సాయంత్రం సరస్వతి ఫంక్షన్ హాల్లో శ్రీకృష్ణ ఉత్సవం పెద్ద ఎత్తున నిర్వహించబడును అందులో విద్యార్థులకు బహుమతులు ఇవ్వబడును ఈ కార్యక్రమానికి రావలసిందిగా ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డిని. ఇస్కాన్ కామారెడ్డి జిల్లా ప్రతినిధి వెంకట దాస్ ప్రభు జి,అయ్యప్ప ఆలయ కమిటీ అధ్యక్షుడు ముదిరెడ్డి విట్టల్ రెడ్డి, బాన్సువాడ ఇస్కాన్ ప్రతినిధులు పిన్నూరి మల్లికార్జున్,ఉప్పల లక్ష్మణ్ గుప్తా, సాయిలు తదితరులు కలిసి ఆహ్వానించారు..

## మనుషుల్ని మనుషుల్లా చూడండి డివిజన్ మెజిస్ట్రేట్ ఒక ఇంటి గుమస్తాలా కాదు


### ఉమ్మడి జిల్లా విద్యార్థి సంఘం నాయకులు మావురం శ్రీకాంత్

**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**
రెండు రోజుల కిందట కామారెడ్డి జిల్లా బాన్సువాడ తాసిల్దార్ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన 78వ స్వతంత్ర వేడుకలో అవమానకర సంఘటన చోటు చేసుకున్న విషయం తెలిసిందే బాన్సువాడ రెవెన్యూ డివిజన్ ఆఫీసర్ రమేష్ రాథోడ్ తన బూట్లను తన అటెండర్ భీమా చేతులతో పట్టుకొని బయటకు తీసుకొచ్చి పెట్టడం ఇలాంటి పనులు చేయించడానికి తను ఒక ఇంటి గుమాస్తా కాదని మనుషుల్ని మనుషులా చూడడం ఒక మెజిస్ట్రేట్ హెూదాకు విలువలను పెంచుతుందని ఉమ్మడి జిల్లా విద్యార్థి సంఘం నాయ కులు మావురం శ్రీకాంత్ తన ఆవేదనను వ్యక్తం చేశారు.



## భూ తగాదాలలో తండ్రిపై దాడి. షాక్ గురైన కూతురు మృతి

**టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)**





సూర్యాపేట జిల్లా నాగారం మండలం డి.కొత్తపల్లి గ్రామంలో భూతగాదాలతో వ్యక్తిపై కర్రలు, రాడ్లతో దాడి తండ్రిపై దాడి చేస్తుండగా చూసి షాక్ గురై అక్కడే మృతి చెందిన కూతురు కాసం పావని (14) కాసం సోమయ్యపై విచక్షణ రహితంగా దాడి చేసిన కడారి సైదులు, కడారి సోమయ్య, కాసం కళింగం,కూతురు మృతదేహంపై పడి రోదించిన తండ్రి, కుటుంబ సభ్యులు. దాడి చేసిన ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు తెలిపిన సీఐ రఘువీర్ రెడ్డి, ఎస్సై ఐలయ్య. గత కొన్నేళ్ల క్రితం కూడా ఇదే గ్రామంలో భూ తగాదాల నేపథ్యంలో ఇరువర్గాలు ఒకరిపై ఒకరు దాడి ఘటనలో ఒకరు మృతి చెందిన సంఘటన కూడా జరిగింది గతంలో ఉమ్మడి జాజిరెడ్డిగూడెం మండలం లో డి కొత్తపల్లి గ్రామం సమస్యాత్మక గ్రామంగా గుర్తింపు పొందింది.

# సమన్వయంతో ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలి



**● జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**
వాతావరణ మార్పులతో సీజనల్ జ్వరాలు విజృంభిస్తున్నందున ప్రభుత్వ, ప్రైవేటు వైద్యులు సమన్వయంతో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ సూచించారు. శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోని, అర్బన్ ఆరోగ్య కేంద్రాల్లోని, జిల్లా ఆస్పత్రి వైద్యులు, పర్యవేక్షకులకు, జిల్లాలోని క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ లో నమోదు చేసుకున్న ఆసుపత్రులు, ల్యాబులు, స్కానింగ్ సెంటర్లు, మెటర్నరీ ఆసుపత్రులు, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు, తదితర ఆసుపత్రులకు చెందిన వైద్యులు, యాజమానులకు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి హరీష్ రాజు లు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లాలోని 25 ప్రభుత్వ వైద్య కేంద్రాలల్లోని డాక్టర్లు, 245 కెమికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ లో నమోదైన ఆసుపత్రుల వైద్యులు, యజమానులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వైద్యులు ఉదయం తొమ్మిది నుండే ప్రజలకు అందుబాటులో ఉంటూ, వచ్చే రోగులకు సేవలు అందించాలని, ఉపకేంద్రాలలో, బస్తీ దవాఖానలు అంతట వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలని, అన్ని రకాల మందులు నిల్వ చేసుకోవాలని సూచించారు. ప్రభావిత గ్రామాలలో, వార్డులలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని, రోగాలు ప్రబలకుండా ముందస్తు చర్యల్లో భాగంగా గ్రామపంచాయతీ, మున్సిపల్, పంచాయతీరాజ్, విద్యాశాఖ, ఐసిడిఎస్ లు సమన్వయంతో పని చేయాలన్నారు. ఎక్కడైనా దోమల ద్వారా వచ్చే వ్యాధులు డెంగ్యూ, మలేరియా ఎక్కడైనా రికార్డు అయినచో వాటి వివరాలు ఆయా పంచాయతీ కార్యదర్శులకు, మున్సిపల్ కమిషనర్ లకు తెలియపరిచాలని, దోమల మందు పిచికారి చేయించాలని సూచించారు. అదేవిధంగా దోమలు పెరగకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రైవేటు వైద్యులు, ఆసుపత్రులకు వచ్చే జ్వరపు రోగుల వివరాలను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయానికి తెలియపరచాలన్నారు. అదేవిధంగా నమోదయ్యే పాజిటివ్ కేసులను శిరం శాంపుల్ ద్వారా పరీక్ష చేసి, డెంగ్యూ గా నిర్ధారణ చేయాలని సూచించారు., క్లినికల్ ఎస్టాబ్లిష్ మెంట్ యాక్ట్ లో భాగంగా అన్ని ఆసుపత్రులు రిజిస్టర్ చేసుకోవాలని, రిజిస్టర్ చేసుకున్న ఆస్పత్రులలో అన్ని చర్యలు చేపట్టాలని, రోగులకు వైద్యులు వారి వివరాలను, తీసుకునే ఫీజు వివరాలు ప్రదర్శించాలన్నారు. ప్రతి ప్రైవేటు ఆసుపత్రిలో రోగులకు సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. జిల్లాలోని ప్రోగ్రాం అధికారులు ఐదు టీములు ఏర్పాటు చేసి, ప్రతి మండలానికి పంపించి, వివరాలు శేఖర్ జరుగుతుందన్నారు. అదేవిధంగా ఈ టీంలు గ్రామాలు సందర్శించినప్పుడు, ప్రైవేట్ వైద్యుల సహకారం అందించాలని కోరారు. జిల్లాలో ప్రతి వైద్యుని వివరాలు నమోదు అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని, లింగ నిర్ధారణ పరీక్షలు చేయకుండా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో 32 స్కానింగ్ పిసిపి ఎన్డిటి ద్వారా నమోదు అయ్యాయన్ని, అదేవిధంగా నమోదైన స్కానింగ్ సెంటర్లో యాక్ట్ ప్రకారం రికార్డులు మైంటైన్ చేయాలని, ఎట్టి పరిస్థితుల్లో లింగ నిర్ధారణ పరీక్షలు చేయరాదని, ఒకవేళ చేసినట్లయితే వారిపై పిసిపి చట్టం ప్రకారం చర్యలు తీసుకోబడ్డాతాయని తెలిపారు. జిల్లాలో వ్యాధులు ప్రబలుతున్నందున ప్రజలలో వైద్య ఆరోగ్యశాఖ పై నమ్మకం కలగజేయాలని, వైద్యాధికారులు రోజువారీగా నివేదికలను జిల్లా కలెక్టర్ కార్యాలయానికి అందజేయాలని సూచించారు. అవగాహన కార్యక్రమాలలో భాగంగా గ్రామ పంచాయతీ లలో డప్పు చాటింపు వేయించాలని, ప్రజలను ఎలాంటి భయాందోళనలు గురి చేయరాదన్నారు. డెంగ్యూ నోటిఫై డిసీస్ కావడంతో వ్యాధిని నిర్ధారణ చేసేటప్పుడు అన్ని తెలుసుకున్న తర్వాతనే వ్యాధి నిర్ధారించాలని, టీహబ్ లో డెంగ్యూ నిర్ధారణ కొరకు ఎలిసా పరీక్షలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాలో అవగాహన కార్యక్రమాల కోసం, సాధారణ ప్రసవాలే ముద్దు, సిజేరియన్లు వద్దు, వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన చర్యలు, లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరం తదితర వాటిపై పోస్టర్లు, కరపత్రాలు విడుదల చేశారు. ఈ సమీక్షంలో జిల్లాలోని వైద్య ఆరోగ్యశాఖ ప్రోగ్రామ్ అధికారులు డాక్టర్ ఎస్ అనిత, డాక్టర్ ప్రసాద్, డాక్టర్ సుధాకర్, డాక్టర్ హరిచంద్ర రెడ్డి, డాక్టర్ కోటేశ్వరరావు, జిల్లా అధ్యక్షుడు డాక్టర్ రమణ, జిల్లా డెంటల్ అసోసియేషన్ సభ్యులు డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ నిశాంత్, ఐఎంఏ సభ్యులు డాక్టర్ మల్లేష్, డాక్టర్ బాలాజీ, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్, బ్లడ్ బ్యాంక్ అధికారులు, జిల్లాలోని ప్రైవేట్ బ్లడ్ బ్యాంక్ యాజమాన్యులు, వైద్యులు, సూపర్వైజర్లు, ఆర్విఎస్కే సిబ్బంది, బస్తీ దవాఖాన సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో రక్షాబంధన్ మహోత్సవ వేడుకలు...



**టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:**
బాన్సువాడ పట్టణంలోని ఆక్స్ఫర్డ్ పాఠశాలలో రక్షాబంధన్ మహోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. అన్నదమ్ముల అనుబంధానికి ప్రతీకగా నిలిచే రక్షాబంధన్ మహోత్సవాన్ని పాఠశాలలో చిన్నారులలో రక్షాబంధన్ విశిష్టతను వివరిస్తూ పండగను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు లావణ్య నరేష్ ఉపాధ్యాయులు పద్మ, రేఖ, సునీత, సవిత, రజిత, లలిత, తదితరులు, పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన ఎమ్మార్వో.



**టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని.**
చింతకాని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన ఎమ్మార్వో అనంతరాజు. చింతకాని మండల ప్రాథమిక ఆరోగ్య వైద్య సిబ్బంది శాలువాతో సత్కరించ నైనది. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ అల్తీవ్,సూపర్వైజర్లు వీరేందర్, కృష్ణారావు ,ఎల్టి సైదులు, ఫార్మసిస్టు మంగీలాలు, వెంకటేశ్వర్లు, స్టాఫ్ నర్స్ అరుణ ఉదయ్, హేమలత రజిని పాల్గొన్నారు.

# నల్ల బ్యాడ్జీలతోవైద్య ఆరోగ్య ఉద్యోగుల సంఘం హెచ్1 యూనియన్

**టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని**
పశ్చిమబెంగాల్ రాష్ట కోల్‌కతా ఆర్‌జి కర్ వైద్య కళాశాలలో జరిగిన వైద్య పీజీ విద్యార్థి మోహిత పై జరిగిన అత్యాచారం మరియు హత్యపై తెలంగాణ ప్రజా, వైద్య ఆరోగ్య ఉద్యోగుల సంఘం హెచ్1 ఐఎన్టియుసి యూనియన్ చింతకాని పీహెచ్సీ నందు నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమం తెలియజేస్తూ ఈ ఘటనపై తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. ఈ సంఘటనపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించి వెంటనే బాధ్యత కుటుంబాలకు న్యాయం చేకూర్చాలని ప్రజలకు వైద్యం అందిస్తూ ప్రజా ఆరోగ్యాన్ని కాపాడే వైద్యుల పై ఇలాంటి అత్యాకాండ కు పాల్పడిన నిందితులను వెంటనే కఠినంగా శిక్షించాలని, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా శారీరక ఉన్మాదులపై ఉక్కు పాదం మోపే విధంగా చట్టాలు ఉండాలని అభిప్రాయపడ్డారు. బాధ్యత కుటుంబాలకి న్యాయం చేకూరే వరకు హెచ్ వన్ యూనియన్ సహకారం ఉంటుందని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో చింతకాని మెడికల్ ఆఫీసర్ అల్తాఫ్ జిల్లా అధ్యక్షులు వి కృష్ణారావు, వర్కింగ్ ప్రెసిడెంట్ నిర్మల జ్యోతి ,శివ ట్రెజరర్ సందీప్ , సిబ్బంది వీరేందర్ హైమీలత మంగీలాల్, వెంకటేష్, రజిని ,అరుణ, సైదులు, గ్రీష్మ ,మధుమై, ఉదయ్ ,కమల, ఉమా రాజేశ్వరితదితరులు పాల్గొన్నారు.



# పేషెంట్ల పట్ల అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలి..

**● జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జెండగే**

**టైమ్స్ ఆఫ్ వార్త - వలిగొండ**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పేషెంట్ల పట్ల అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జెండగే వైద్యాధికారులకు సూచించారు. శనివారం నాడు ఆయన వలిగొండ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ప్రతిరోజు వస్తున్న అవుట్ పేషెంట్ల వివరాలు, ల్యాబ్ లో నిర్వహిస్తున్న పరీక్షల వివరాలను పరిశీలించారు. వార్డులు తిరిగి పేషెంట్లతో ఏ సమస్యలపై ఆసుపత్రికి వచ్చింది అడిగి తెలుసుకున్నారు. వర్షాకాలం కాబట్టి సీజనల్ వ్యాధుల పట్ల వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, అందుబాటులో అన్ని రకాల మందులను, రాపిడ్ కిట్స్ సిద్ధంగా ఉంచుకోవాలని వైద్యాధికారులకు సూచించారు. ఆరోగ్య కేంద్రంలో పారిశుద్యపనులు పక్కగా నిర్వహించాలని, దోమల వ్యాప్తి నివారణకు అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ స్వర్ణలత, డాక్టర్ స్వామి, ఎంపీడీఓ జితేందర్ రెడ్డి, ఉన్నారు.



## నాగులవంచలో బీజేపీ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ..

**టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని**
చింతకాని మండలం నాగులవంచ గ్రామంలో గ్రామ యువకులతో బీజేపీ మండల అధ్యక్షులు కొండా గోపి కొవ్వొత్తుల ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలకత్తా లో పీజీ చేస్తున్న జూనియర్ డాక్టర్ మోహిత ని కొంతమంది నరరూప రాక్షసులు మానభంగం చేసి



ఘోరాతి ఘోరంగా హింసించి నరకయాతన చూపించి చంపి వేశారు. డాక్టర్ మోహితకి తగిన న్యాయం చేయాలని, ఈ అఘాయిత్యానికి పాల్పడిన రాక్షసులని కఠినంగా శిక్షించి, ఉరితీసి తన ఆత్మకు శాంతిని చేకూర్చాలని నాగులవంచ గ్రామంలో కొవ్వొత్తుల ర్యాలీ చేయడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమానికి గ్రామ యువకులు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (18-08-24)MAA_times of varha main (13-2).qxd 8/18/2024 6:41 AM Page 3





# వైద్యురాలిపై అఘాయిత్యానికి పాల్పడిన దుండగులను కఠినంగా శిక్షించాలి

**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**

కలకత్తాలో ఇటీవల వైద్యురాలని అత్యాచారం చేసి, హత్య చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు, వైద్య సిబ్బంది, మదర్ థెరిస్సా ఎడ్యుకేషనల్, సోషల్ సర్వీస్ సొసైటీ సభ్యులు కే భువనేశ్వరి(ఎన్జీవో), దేవరాజ్ మాధవన్ లు డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ఆసుపత్రి వైద్యులు, వైద్య సిబ్బంది నల్ల బ్యాడ్జీలు ధరించి, నిరసన వ్యక్తం చేయగా, వారి నిరసన కార్యక్రమానికి మదర్ థెరిస్సా సొసైటీ సభ్యులు భువనేశ్వరి, దేవరాజ్ మాధవన్ లు సంపూర్ణ మద్దతు తెలుపుతూ నిరసన కార్యక్రమంలో పాలుపంచుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి నుండి పాత బస్టాండ్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆసుపత్రి వైద్యులు, వైద్య సిబ్బంది మాట్లాడుతూ,కలకత్తాలో జరిగిన సంఘటన మానవాళికే చెరగని మచ్చ అని,విధులు నిర్వహిస్తున్న మహిళా డాక్టర్ పట్ల అనుచితంగా ప్రవర్తించడమే కాక అత్యాచారం చేసి,హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.సభ్య సమాజం తలదించు కునేలా ఉన్నా ఈ సంఘటనను ప్రతి ఒక్కరు ఖండించాలని పిలుపునిచ్చారు.మదర్ థెరిస్సా సొసైటీ సభ్యులు కే భువనేశ్వరి(ఎన్జీవో) మాట్లాడుతూ,వ్యవస్థ బాగుండాలంటే




టీచర్, డాక్టర్ వల్లనే సాధ్యపడుతుందని,అలాంటిది మహిళా వైద్యురాలికే రక్షణ లేకపోతే మామూలు మహిళల పరిస్థితి ఏమిటని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.సంఘటన జరిగి వారం రోజులు అవుతున్నప్పటికీ ఇంతవరకు ఎవరిపై చర్యలు తీసుకోక పోవడం సిగ్గుచేటు అని మండిపడ్డారు. ప్రభుత్వం ఇప్పటికైనా మేల్కొని,సంఘటనకు బాధ్యులైన వారిని పట్టుకుని, ఉరి శిక్ష విధించాలని డిమాండ్ చేశారు. ఇక ముందు ఇలాంటి సంఘటనలు జరగకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.నేటి సమాజంలో గౌరవ ప్రధానంగా జీవించే వైద్యుల పట్ల,సమాజ సేవ చేస్తున్న వైద్యుల పట్ల ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత పాలక ప్రభుత్వాలపై,ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు.పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించ కుంటే ఆందోళనలు తీవ్రం చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ రమేష్,డాక్టర్ అభిఘ్న, సిహెచ్ఓ కే వెంకటేశ్వర్,డాటా ఎంట్రీ ఆపరేటర్ ధనలక్ష్మి, స్టాఫ్ నర్సులు స్రవంతి,రేవతి,హెల్త్ అసిస్టెంట్లు రమేష్, శ్రీధర్,మదర్ థెరిస్సా సొసైటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా డాక్టర్‌ని అత్యాచారం చేసి హత్య చేసిన నిందితులను వెంటనే శిక్షించాలి

## నల్ల బ్యాడ్జిలు ధరించి కొవ్వొత్తులతో నిరసన తెలిపిన వైద్య సిబ్బంది

## ప్రాణాలు పోసే డాక్టర్ కి రక్షణ కరువైన వేళ



**టైమ్స్ ఆఫ్ వార్త - సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)**

తుంగతుర్తి మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రం ముందు కోల్ కత్తాలో ట్రైనింగ్ డాక్టర్ పై అత్యాచారం చేసి దారుణంగా హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలంటూ ఓపీ సేవలను నిలిపివేసిన వైద్య సిబ్బంది, నర్సులు శనివారం నల్లబ్యాడ్జీలు ధరించి కొవ్వొత్తులతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా వైద్యుల రక్షణ కోసం ప్రత్యేక చట్టం తీసుకురావాలని, బాధ్యత కుటుంబానికి ప్రభుత్వం న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్స్ ఆరోగ్య వైద్య సిబ్బందిలు పాల్గొని నిరసన వ్యక్తం చేశారు.

# అర్హులైన రైతులకు అందని రుణమాఫీ..

● మాజీ జిల్లా రైతుబంధు నాయకులు మంకెన రమేష్



**టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని**

అర్హులైన అందరికీ రైతు రుణ మాఫీ జరగలేదని మాజీ జిల్లా రైతుబంధు నాయకులు మంకెన రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు.మంకెన రమేష్ మాట్లాడుతూ రెండు లక్షల లోపు అర్హత ఉన్న రైతులకు కూడా పూర్తిస్థాయిలో రుణమాఫీ జరగ లేదని వారు అన్నారు. రైతులను కాంగ్రెస్ ప్రభుత్వ మాయ మాటలతో మభ్య పెట్టే విధంగా పరిపాలన సాగిస్తుందని అన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికి రుణమాఫీ అందాలని ఆయన ఒక ప్రకటనలో తెలియజేశారు.లేనిపక్షంలో రైతులతో కలిసి ధర్నాలో రాస్తారోకోలు చేస్తామని వారు అన్నారు.

# ట్రినిటీ హైస్కూల్లో రక్షాబంధన్ సంబరాలు

**టైమ్స్ ఆఫ్ వార్త - చౌటుప్పల్**



చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని ట్రినిటీ హైస్కూల్లో శనివారం విద్యార్థినీ విద్యార్థులు రక్షాబంధన్ సంబరాలను ఘనంగా నిర్వహించుకున్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఉజ్జిని మంజుల మరియు చైర్మన్ కేవిబి కృష్ణారావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ఉజ్జిని మంజుల మాట్లాడుతూ అన్నా చెల్లెళ్ల మధ్య అనుబంధానికి రక్షాబంధకు ప్రత్యేకమైన చరిత్ర ఉందని,అన్నా చెల్లెల మధ్య రక్షాబంధన్ ఒక మంచి సోదర భావాన్ని పెంపొందిస్తుంద న్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు,ఉ పాధ్యాయినీ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# రాచకొండ ఫారెస్ట్ భూముల్లో బోర్లు వేస్తే కేసులు నమోదు చేస్తాం

● ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ శంకర్ నాయక్



**టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం**

సంస్థాన్ నారాయణపురం రాచకొండ ప్రాంతంలోని ఫారెస్ట్ భూముల్లో బోర్లు వేయడం గానీ జెసిబి తో చదను చేయడం గాని చేస్తే అటవీ చట్టాల ప్రకారం కేసులు నమోదు చేసి అట్టి వాహనాలను సీజ్ చేస్తామని ప్రజలు కూడా సహకరించాలని ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ శంకర్ నాయక్ తెలిపారు.

# ఆర్థిక సహాయం అందజేసిన పరస బోయిన నరసింహ్మా



**టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం**

సంస్థాన్ నారాయణపురం మండలం చిల్లాపురం గ్రామంలో పెట్టుగళ్ళ మీసాలు రాములు మరణించారు.ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు పరసబోయిన నరసింహ్మా మృతుని కుటుంబానికి 5000/- ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు.ఈ కార్యక్రమంలో చిల్లాపురం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లింగంపల్లి జలంధర్, నారాయణపురం మండలం యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మెరుగు యాదగిరి,పెట్టుగల శేఖర్, చిల్లాపురం కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొనడం జరిగింది.

# టీటీడీ దర్శనానికి ప్రత్యేక బస్సు సర్వీస్ ప్రారంభం

**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**

బాన్సువాడ పట్టణంలోని భూమండపల్లి చౌరస్తా నుంచి తిమ్మాపూర్ గుట్ట వరకు ప్రతి సోమవారం శనివారం స్పెషల్ బస్సును ఏర్పాటు చేస్తున్నట్లు బాన్సువాడ డిపో మేనేజర్ సరితా దేవి తెలిపారు. శ్రావణమాసం సందర్భంగా తెలంగాణ తిరుపతి దేవస్థానం తిమ్మాపూర్ కు వెళ్లే భక్తుల సౌకర్యార్థం ఏర్పాటుచేసిన స్పెషల్ బస్సు సర్వీసును భక్తులు వినియోగించుకోవాలని ఆమె కోరారు.

# బాన్సువాడలో ఇస్కాన్ సత్సంగం...

**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**

బాన్సువాడ లోని హనుమాన్ వ్యాయామశాల ఆవరణలో శుక్రవారం రాత్రి ఇస్కాన్ ఆధ్వర్యంలో సత్సంగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రభుజి మాట్లాడుతూ ఆత్మసాక్షిత్కారం గురించి బోధిస్తూ కృష్ణ తత్వాన్ని అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు.ఈ సత్సంగంలో పిన్నూరి మల్లికార్జున్ ,కంకణాల అరవింద్ కుమార్ గుప్తా, కిట్టు, కైరం కొండ గంగాధర్, తదితర సత్సంగ్ భక్తులు ,పాల్గొన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న జీవితం ఆదర్శప్రాయం



● గోప జిల్లా అధ్యక్షులు కుర్ర శ్రీనివాస్

**టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి**

సర్దార్ సర్వాయి పాపన్న ఆశయ సాధనకు గౌడ సోదరులు ఐక్య పోరాటాలు చేయాలని గొపా (గౌడ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనర్స్ అసోసియేషన్) జిల్లా అధ్యక్షులు కుర్ర శ్రీనివాస్ అన్నారు. చిన్నగూడర్ మండల గోపా కమిటీ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న 374వ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వాయి పాపన్న చిత్రపటానికి జిల్లా డివిజన్ మండల కమిటీ బాధ్యులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ మాట్లాడారు. పూర్వపు వరంగల్ జిల్లా రఘునాథపల్లి మండలం ఖిలాషా పురంకు చెందిన గీత కార్మికుడు సర్వాయి పాపన్న గౌడ్ బహుజనుల సంక్షేమం కోసం తన జీవితాన్ని త్యాగం చేశాడన్నారు. జమీందారులు దొరల నిరంకుశ పోవడానికి విసిగాంచిన సర్వాయి పాపన్న 12 వేల మందితో దళాన్ని ఏర్పాటు చేసి తురుష్కుల మొగలులపై దాడి చేసి రాజాధికారాన్ని చేపట్టాడు. ప్రజలపై ఎలాంటి పన్నులు విధించకుండా సుపరిపాలన అందించాడు. భూస్వాములు, పెత్తందార్ల గుండెల్లో గుబులు పుట్టించిన యోధుడని కొనియాడారు. చత్రపతి శివాజీకి సమకాలికుడుగా పేరుపొందాడు. గౌడ కులంలో పుట్టి రాజుగా పాలన అందించిన సర్వాయి పాపన్న చరిత్రను అగ్రకులాలు అణగదొక్కే ప్రయత్నం చేసిన జానపద కళారూపాల్లో సర్వాయి పాపన్న పోరాట పటిమను ప్రజల హృదయాల్లో చిరస్మరణీయంగా ఉందన్నారు. నేటి ప్రభుత్వం సర్వాయి పాపన్న విగ్రహాన్ని జిల్లా కేంద్రాల్లో ఏర్పాటు చేసి బహుజనలకు సముచిత స్థానం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు చీకటి శ్రీనివాస్, డివిజన్ అధ్యక్షులు తాళ్లపల్లి రమేష్, ఉపాధ్యక్షులు భర్తపురం కొమురెల్లి, జిల్లా నాయకులు బాలగాని వెంకన్న, గోప మండల అధ్యక్షులు గాడి పెల్లి శ్రీనివాస్, కార్యదర్శి గంధసిరి శ్రీపాల్, కల్లు గీత కార్మిక సంఘం జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ గాడిపెల్లి శ్రీనివాస్, వెంకన్న, అంబరీష, యాకూబ్, యాదగిరి,మల్లేష్ తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ ఆధ్వర్యంలో కేటీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం

**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**

బిఆర్ఎస్ పార్టీ అగ్ర నాయకుడు, మాజీ మంత్రి కేటీఆర్ మహిళలపై చేసిన వ్యాఖ్యలు నిరసిస్తూ, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణ కాంగ్రెస్ నాయకులు పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట కోల్ బెల్ట్ రహదారిపై శనివారం కేటీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పట్టణ మహిళా అధ్యక్షురాలు గడ్డం రజని మాట్లాడుతూ, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను, అభివృద్ధిని చూసి, రైతులు, మహిళలు పడుతున్న సంతోషాన్ని చూసి ఓర్వలేక బిఆర్ఎస్ నాయకుడు కేటీఆర్ కాంగ్రెస్ పై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్ర మహిళల కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి, అమలు చేస్తున్న ఉచిత బస్సు ప్రయాణం పట్ల కేటీఆర్ మాట్లాడుతూ, బస్సులను కేవలం ఆడపడుచులు డాన్సులు, రికార్డులు చేసుకోవడానికే అంటూ ఆయన చేసిన మాటలు తెలంగాణ మహిళలను కించపరిచేలా ఉన్నాయని, బిఆర్ఎస్ నాయకులకు తెలంగాణ ఆడపడుచులు ఏ విధంగా కనిపిస్తున్నారని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. బిఆర్ఎస్ నాయకుడు కేటీఆర్, బిఆర్ఎస్ నేతలు మరోమారు మహిళ పట్ల ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే సహించలేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు పుల్లూరి లక్ష్మణ్, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షుడు నేరువట్ల శ్రీనివాస్, పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కనకం రాజు, యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఎండి నయీమ్, నాయకులు ఆకుదారి శ్రీనివాస్, ఉదయ్, మహిళా



కాంగ్రెస్ నాయకులు పోచంపల్లి లక్ష్మి, రాధ, స్వరూప, కళ, లక్ష్మీ, స్రవంతి, కవిత, రాజేశ్వరి, జావిద్ ఖాన్, ఇసాక్, భాకాల సంతోష్, సంజీవ్ రాజేష్, శ్రీకాంత్, మహేష్, తిరుపతి, పరమేష్, అన్వేష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# పోడు భూముల పంపిణీపై సమగ్ర వివరాలు అందించండి






● రాష్ట్ర అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ

● మంత్రి సీతక్కతో కలిసి ఎమ్మెల్యేలు, కలెక్టర్లతో వీ.సీ ద్వారా సమీక్ష

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్**

పోడు భూముల పంపిణీకి సంబంధించిన సమగ్ర వివరాలను అందించాలని రాష్ట్ర అటవీ శాఖా మంత్రి కొండా సురేఖ జిల్లా కలెక్టర్లకు సూచించారు. రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్కతో కలిసి శనివారం మంత్రి కొండా సురేఖ ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఆయా జిల్లాలలో ఇప్పటివరకు పోడు పట్టాల కోసం వచ్చిన క్లెయిములు ఎన్ని, వాటిలో ఎంతమందికి ఎన్ని ఎకరాల భూములకు పట్టాలు పంపిణీ చేశారు, ఇంకను ఎన్ని క్లెయిములు పెండింగ్ లో ఉన్నాయి, అందుకు గల కారణాలు ఏమిటి, పట్టాలు పొందిన వారికి భూమి హద్దులు చూపించారా తదితర వివరాలను ఒక్కో జిల్లా వారీగా అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు రెండు విడతలుగా రాష్ట్రంలో పోడు పట్టాల పంపిణీ జరిగినప్పటికీ, ఇంకనూ పలుచోట్ల గిరిజనుల నుంచి వినతులు వస్తున్నాయని అన్నారు. నిబంధనలకు అనుగుణంగా అర్హత కలిగిన కుటుంబాలకు న్యాయం చేయాల్సిన అవసరం ఉందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని పోడు భూములు, పట్టాల పంపిణీకి సంబంధించిన పూర్తి వివరాలను నిర్ణీత గడువులోపు పంపించాలని సూచించారు. వీటిపై ముఖ్యమంత్రితో చర్చించి తగు నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని వెల్లడించారు. పోడు భూములకు సంబంధించి భవిష్యత్తులో మళ్ళీ ఇబ్బందులు తలెత్తకుండా సమగ్ర చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. అయితే, ఎక్కడ కూడా అటవీ భూముల ఆక్రమణ, చెట్ల నరికివేత జరగకుండా పకడ్బందీగా వ్యవహరించాలన్నారు. అడవుల నరికివేత వల్ల కలిగే నష్టాల గురించి అటవీ, సరిహద్దు ప్రాంతాల ప్రజలందరిలో అవగాహన పెంపొందించేందుకు విస్తృత స్థాయిలో కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. కాగా, సిరికొండ మండలం రావుట్లలో అటవీ భూమిని కొంతమంది యథేచ్ఛగా చెట్లు నరికివేసి కబ్జాలకు పాల్పడుతున్నారని వీ.సీలో పాల్గొన్న సందర్భంగా ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి మంత్రికి ఫిర్యాదు చేశారు. తక్షణమే విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని మంత్రి సంబంధిత అధికారులను ఆదేశించారు. దీనిపై కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు స్పందిస్తూ, వెంటనే అదనపు కలెక్టర్ ను పంపించి క్షేత్రస్థాయి పరిశీలన జరిపిస్తామని, సమగ్ర వివరాలతో నివేదిక పంపిస్తామని, బాధ్యులపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి మాట్లాడుతూ, తన నియోజకవర్గంలోని 7 మండలాలలో పోడు భూముల సమస్య నెలకొని ఉందని, అర్హులైన వారికి న్యాయం చేయాలని మంత్రిని కోరారు. అదేవిధంగా మారుమూల గిరిజన తండాలు, అటవీ సరిహద్దు గ్రామాలకు రవాణా వసతిని మెరుగుపర్చేందుకు రోడ్లు నిర్మించాలని, తాగు నీటి వసతి ఇత్యాది సౌకర్యాలు కల్పించాలని కోరగా, మంత్రి సానుకూలంగా స్పందించారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి నాగూరావు, అటవీ శాఖ డివిజనల్ అధికారి భవానీశంకర్ తదితరులు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (18-08-24)MAA_times of varha main (13-2).qxd 8/18/2024 6:41 AM Page 4



# అద్దాలు పెడితే ఎత్తుకెళ్లిన దుండగులు

టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం



యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో మూల మలుపుల తో జనం ఇబ్బంది పడుతున్నారని గుడి గుట్ట శ్రీ సత్యనారాయణ స్వామి ఆలయ శ్రీ గురూజీ ఆధ్వర్యంలో కల్కి మిషన్ వారి సహకారంతో ప్రమాదాలు జరగకుండా మూల మలుపుల దగ్గర ఈ అద్దాలను వేయించడం జరిగింది. వాటిని గుర్తు తెలియని వ్యక్తులు శుక్రవారం అద్దాలను ఊడగొట్టి నిలబెట్టి ఉంచిన స్తంభాన్ని చిందర వందరం చేయడం జరిగింది. ఇలాంటి దుండగులు వారి ప్రాణాలను కాపాడాలని అమర్చితే ఇలాంటి పనులు చేయడం సరైనది కాదు తక్షణమే పోలీస్ అధికారులు వీటిని పరిగణలోకి తీసుకుని ఈ పనిచేసిన వారిని వెతికి శిక్షించాలని అన్నారు,అద్దాలను జాగ్రత్త పరచాలని కోరారు. ఇలాంటి పనులు ఎవరైనా చేసి ఉన్నారని మీకు తెలిస్తే పోలీసులకు సమాచారాన్ని ఇవ్వాలన్నారు.

# ఈ నెల 20 నుంచి ప్రత్యేక ఓటరు జాబితా సవరణ

- జనవరి 6న తుది ఓటరు జాబితా
- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్



ఈ నెల 20 నుంచి వచ్చే అక్టోబరు 18 వరకు ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం చేపట్టాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి సూచించారు. అదనపు ఛీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ లోకేశ్ కుమార్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి సీఈఓ శనివారం జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష జరిపారు. ఈ నెల 20 నుంచి చేపట్టాల్సిన ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంపై సూచనలు చేశారు. బూత్ లెవల్ అధికారులు ఇంటింటికి తిరుగుతూ, ఓటరు జాబితా ప్రకారంగా పరిశీలన చేయాలన్నారు. కొత్త ఓటర్ల నమోదు, చిరునామా మార్పు, అవసరమైన చోట వివరాల సవరణ చేయాల్సి ఉంటుందని సూచించారు. ఒకే చిరునామాపై ఎక్కువ మంది ఓటర్లు ఉన్నట్లయితే, మరింత నిశితంగా పరిశీలన చేయాలన్నారు. వచ్చే అక్టోబరు 29న ముసాయిదా ఓటరు జాబితా ప్రకటించడం జరుగుతుందని సీఈఓ తెలిపారు. వీటిపై సవరణలు, అభ్యంతరాలను నవంబరు 28 వరకు స్వీకరించాలని, వాటిని డిసెంబరు 24 లోపు పరిష్కరించాలని తెలిపారు. వచ్చే 2025 జనవరి 6వ తేదీన తుది ఓటరు జాబితా ప్రచురించడం జరుగుతుందని వెల్లడించారు. ఓటరు జాబితా రూపకల్పనలో ఇంటింటి సర్వే చాలా ముఖ్యమని, ఈ.ఆర్.ఓ., ఎఈఆర్ఓ, సూపర్వైజర్ల పర్యవేక్షణలో బూత్ లెవల్ ఆఫీసర్లు ఇంటింటి సర్వే పకడ్బందీగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇంటింటి సర్వే నిర్వహణపై నియోజక వర్గ స్థాయిలో మాస్టర్ ట్రైనర్స్ ద్వారా బీఎల్ఓ లకు అవగాహన తరగతులు ఏర్పాటు చేయాలని అన్నారు. బూత్ లెవల్ ఆఫీసర్ వద్ద ఎలక్టోరల్ జాబితా, పోలింగ్ స్టేషన్ మ్యాప్, వివిపి ఓటర్ల వివరాలు ఉండేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. బూత్ లెవల్ ఆఫీసర్లు తమ ఉన్న బి.ఎల్.ఓ. యాప్ లో ఓటర్ల వివరాలను నమోదు చేయాల్సి ఉంటుందన్నారు. ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు ఏర్పాటు చేసి, వారి సూచనలు, అభిప్రాయాలను స్వీకరించాలన్నారు. ఓటు హక్కు నమోదు కోసం 18 సంవత్సరాలు నపూర్తి చేసుకుంటున్న యువత వివరాలను బూత్ లెవల్ అధికారుల ద్వారా ముందుగానే సేకరించాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, అదనపు కలెక్టర్ అంకిత్, కలెక్టరేట్ ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు పవన్, సాత్విక్ తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి



టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం

నారాయణపురం గ్రామానికి చెందిన నాతి నరసింహ గౌడ్ (పోస్ట్ ఆఫీస్) సోదరి బత్తుల అంజమ్మ, మరణించారు విషయం తెలుసుకొని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి, యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు మందుగుల బాలకృష్ణ,నారాయణపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏపూరి సతీష్,నారాయణపురం మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నర సింహ్మ, మృతదేహానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు 5,000 ఐదు వేల ఆర్థిక సహాయంగా అందజేశారు.ఈ యొక్క కార్యక్రమంలో మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు చిలువరు కృష్ణ, ఉప్పరగొని యాదయ్య,రాచకొండ రమేష్ బాబు,ఉప్పల రాజయ్య, చిలుకరి శ్రీనివాస్, చిలువేరు రమేష్, దూసరి వెంకటేష్ గౌడ్,ఉప్పల నాగరాజు,పెద్దగోని కృష్ణయ్య గౌడ్, బాల్గురి శివ, మారగోని శంకర్ గౌడ్,బద్దుల మురళి యాదవ్,అబ్బన గోని వంశీ యాదవ్,బద్దుల యాదగిరి,రేవన పెల్లి గోపాల్,షేక్ అబ్దుల్ హక్,గార్ల పాటి వెంకటేష్ గుప్తా, నారాయణపురం గౌడ సంఘం అధ్యక్షులు బద్దం యాదయ్య గౌడ్,బిజెపి జంగయ్య గౌడ్, పాల్గొన్నారు.

# వైద్య విద్యార్థిని పై అఘాయిత్యానికి పాల్పడిన దుండగులకు ఉరిశిక్ష విధించాలి

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



కలకత్తాలో ప్రభుత్వ వైద్య కళాశాలలో రెండో సంవత్సరం పీజీ చదువుతున్న వైద్య విద్యార్థినిని అత్యంత దారుణంగా హింసించి, అత్యాచారం చేసి, హత్య చేసిన దుండగులకు ప్రజాకోర్టులో బహిరంగంగా ఉరిశిక్ష విధించాలని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా(అథవాలే) జిల్లా అధ్యక్షుడు గుడికందుల తిరుపతి, జిల్లా ఇంచార్జ్ పులిపాక శ్రీనివాస్ బెంగాల్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం ఆర్పిఐ(ఏ) పార్టీ ఆధ్వర్యంలో మండల తహశీల్దార్ సతీష్ కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ, దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 78 సంవత్సరాలు గడిచిన ఇప్పటికీ పసికందుల నుండి వృద్ధుల వరకు ప్రతిరోజు ఏదో ఒకచోట మహిళలపై హత్యలు, అత్యాచారాలు రోజురోజుకు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కళాశాలలో మత్తు పదార్థాలు, దూమాపానాలను సేవించి, అఘాయిత్యాలకు, పాల్పడుతున్నారని మత్తు పదార్థం సేవించే వారికి కళాశాలలో అడ్మిషన్లు ఇవ్వవద్దని డిమాండ్ చేశారు. అనంతరం మండల నూతన తహశీల్దార్ గా బాధ్యతలు చేపట్టిన సతీష్ ను ఆర్పిఐ(ఏ) పార్టీ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు ధర్మపురి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గరిగే వెంకటేశ్వర్లు, కార్యదర్శి ఎండి యాకుబ్, నాయకులు మామిడిపెల్లి ప్రకాష్, వేమూరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే వినోద్, జిల్లా కలెక్టర్‌లతో సమావేశమైన ఏరియా జీఎం దేవేందర్



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

జిల్లాలోని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి,జిల్లా కలెక్టర్ లతో సింగరేణి ఏరియా నూతన జనరల్ మేనేజర్ జి.దేవేందర్ శనివారం మర్యాదపూర్వకంగా కలిసి,వారితో వేర్వేరు సమావేశం అయ్యారు.ఈ సందర్భంగా వారికి మొక్కను బహుకరించారు.అనంతరం ఏరియాలోని బొగ్గు గనుల స్థితిగతులు గురించి ఎమ్మెల్యే,కలెక్టర్‌లతో జిఎం.దేవేందర్ చర్చించారు.

# గ్రీన్ వుడ్ పాఠశాలలో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు




టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

మండలంలోని గ్రీన్ వుడ్ పాఠశాలలో శనివారం ముందస్తు రక్షాబంధాన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థినిలు విద్యార్థులకు రాఖీలు కట్టి, ఒకరి కొకరు మిఠాయిలు తినిపించుకొని,తమ సోదరభావాన్ని,ఆప్యాయతను చాటుకున్నారు.అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చంద్రమోహన్ మాట్లాడుతూ,రాఖీ పండుగ గొప్పతనాన్ని విద్యార్థులకు తెలియపరిచారు.కాగా వీరిని పాఠశాల డైరెక్టర్ డాక్టర్ భరద్వాజనాయుడు, ఏజీఎం పవన్ మార్ లు అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల, వైస్ ప్రిన్సిపాల్ తిరుపతి, ఏవో కుద్దూస్,పాఠశాల ఉపాధ్యాయులు,సిబ్బంది,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఇండియన్ డెంటల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

కోల్‌కతలో మహిళా డాక్టర్ దారుణ హత్యను ఖండిస్తూ ఇండియన్ డెంటల్ అసోసియేషన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో శనివారం నిజామాబాదు నగరంలోని దర్నాచౌక్ లో నిరసన ప్రదర్శన నిర్వహించారు.మహిళా డాక్టర్ ను హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఐడిఎ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మంజునాథ్, సుగుణాకర్, మేఘన దంత కళాశాల ప్రిన్సిపాల్ ప్రతాప్,దంత వైద్యులు రోహిత్, భాస్కర్, సందీప్, రాజ శేఖర్, అనిల్, రఘు, కార్తిక్,ఫణీంద్ర,స్వరూప,కవిత,ప్రతాప్,సమీర్,అంకిత్,వివేక్ పాల్గొన్నారు.

# బోధన్ బంద్ ప్రశాంతం...



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బంగ్లాదేశ్ లో హిందువులపై హిందూ దేవాలయాలపై జరుగుతున్న దాడులను నిరసిస్తూ హిందూ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో శనివారం బోధన్ లో చేపట్టిన బంద్ ప్రశాంతంగా కొనసాగింది.విద్యాసంస్థలు, వ్యాపారస్తులు స్వచ్ఛందంగా తమ దుకాణాలను మూసివేసి బందుకు సంపూర్ణ సహకారం అందించారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పట్టణ సిఐ వీరయ్య ఆధ్వర్యంలో బందోబస్తును ఏర్పాటు చేశారు.

# హత్యకు గురైన జూనియర్ డాక్టర్ మృతి పట్ల నివాళులు



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

ఇటీవల కోల్కతాలోని ఓ మెడికల్ కాలేజీలో హత్యకు గురైన జూనియర్ డాక్టర్ మృతి పట్ల శనివారం తెలంగాణ ప్రైవేట్ మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ రాష్ట్ర,జిల్లా కమిటీల పిలుపు మేరకు నివాళులు అర్పించారు.బోధన్ పట్టణంలోని ఫస్ట్ ఎయిడ్ క్లినిక్లను మూసివేసి హత్యకు గురైన వైద్యురాలికి సంతాపం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిపిఎంపి అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ బోధన్ అధ్యక్ష కార్యదర్శులు కె యాద చారి, కారం స్వామి, సభ్యులు హనుమాన్లు, రియాజ్, శ్రీనివాస్ ,బాలరాజ్, శివన్నారాయణ, అనిల్, నాగేష్ ,రఘు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుల నిరసన...

## నిందితులను కఠినంగా శిక్షించాలి...




టైమ్స్ క్ఫ్ వార్త-బోధన్

పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలోని కోల్ కత్తా నగరంలో జూనియర్ వైద్యురాలి పై అత్యాచారం చేసి, హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని బోధన్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది డిమాండ్ చేశారు. వైద్యురాలు మృతికి నిరసనగా 24గంటలు ఓపి సేవలను దేశ వ్యాప్తంగా నిలిపివేయాలని పిలుపునిచ్చిన సందర్భంగా శనివారం బోధన్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలు నిలిపి నల్ల బ్యాడ్జీలు ధరించి ప్లకార్డులతో నిరసన తెలిపారు. నిందితులను కఠినంగా శిక్షించాలని నినదిస్తూ ర్యాలీ చేపట్టారు.ప్రజలను రక్షించే తమ రక్షణకు చర్యలు చేపట్టాలని కోరారు. ఈ సందర్భంగా ఇంచార్జి సూపరింటెండెంట్ సంపత్ మాట్లాడుతూ వైద్యులపై దాడులను ఉపేక్షించేది లేదని,నిందితులను కఠినంగా శిక్షించాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పట్టణంలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో పోలీస్ ఔట్ పోస్ట్ ఏర్పాటు చేయాలని కోరారు. ఈ నిరసనలో స్త్రీ వైద్య నిపుణురాలు సాల్విన, వైద్యులు సోఫి, సందీప్, ఫార్మాసిస్ట్ జగదీష్, నర్సింగ్ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పలువురిని పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ ఆర్మూర్ ఇంచార్జ్ వినయ్ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లాలోని ఆర్మూరు నియోజకవర్గంలో గల ఆలూర్ మండలంలోని మిర్ధాపల్లి గ్రామంలో పలువురిని కాంగ్రెస్ పార్టీ ఆర్మూర్ నియోజకవర్గ ఇంచార్జ్ ప్రొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి పరామర్శించారు. నిజాం సాగర్ కెనాల్ మాజీ లిఫ్ట్ చైర్మన్ యాల్ల సాయ రెడ్డి తో కలిసి నియోజకవర్గంలోని ఆలూరు గ్రామంలో పొట్టొల్ల నడపి గంగారం ఇటీవలే అనారోగ్యంతో మృతిచెందడంతో వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అదేవిధంగా సౌడ గంగారం ఇటీవలే అనారోగ్యంతో మృతిచెందడంతో వారి కుటుంబ సభ్యులు పరామర్శించారు. అనంతరం మిర్ధాపల్లి మాజీ సర్పంచ్ దండు నారాయణ తల్లి దండు మరియమ్మ ఇటీవలే అనారోగ్యంతో మృతిచెందడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పెంట ఇంద్రుడు, మోర్తాడ్ బోజారెడ్డి, మధు, తూర్పు మల్లారెడ్డి, లోక సాయి రెడ్డి, బద్దం బాల్ రెడ్డి, కోమన్ పల్లి శ్రీనివాస్ రెడ్డి, భోజన్న, గంగారెడ్డి, అంబేద్కర్ యువజన సభ్యులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (18-08-24)MAA_times of varha main (13-2).qxd 8/18/2024 6:41 AM Page 5



# ప్రతిపక్షాలు ఇకనైనా బుద్ధి తెచ్చుకొని కుమిలిపోకుండా ప్రజాసేవలో ఉండాలి

- కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడడంతో ప్రజా ప్రభుత్వం వచ్చిందని ప్రజలు ఆనందంగా ఉన్నారు
- టిఆర్ఎస్ పార్టీ తప్పుడు ప్రచారాలతో రైతులను మోసం చేసే ప్రయత్నం చేస్తుంది
- రైతు రుణమాఫీ పై కాంగ్రెస్ ప్రభుత్వం స్పష్టమైన జీవోను విడుదల చేసింది
- రైతులు ఆనందంగా ఉన్నారని తట్టుకోలేక టిఆర్ఎస్ నాయకులు మతిస్థిమితం లేకుండా మాట్లాడుతున్నారు
- 10 సంవత్సరాల పాలనలో రోడ్లకు, గుట్టలకు డబ్బులు ఇచ్చిన ఘనత టీఆర్ఎస్ పార్టీదీ
- విలేకరుల సమావేశంలో నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి




**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

టిఆర్ఎస్ పార్టీ తప్పుడు ప్రచారంతో రైతులను మోసం చేసే ప్రయత్నం చేస్తుందని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ భవన్ లో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి అధ్యక్షతన రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తహేర్ బిన్ హందన్, రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గడుగు గంగాధర్ లతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత ప్రజా ప్రభుత్వం వచ్చిందని ప్రజలు ఆనందంగా ఉన్నారని, ప్రభుత్వం వచ్చి ఆరు నెలల్లోనే ఇచ్చిన హామీలు నెరవేరుస్తూ విజయవంతంగా ముందుకు వెళ్తుందని చూసి తట్టుకోలేక కేటీఆర్, హరీష్ రావు అబద్ధపు మాటలు మాట్లాడుతూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని ఆయన అన్నారు. రైతు రుణమాఫీ పైన కాంగ్రెస్ ప్రభుత్వం స్పష్టమైన జివో విడుదల చేసిందని, అందులో భూమి వుండి దానిపై రుణం తీసుకున్న కుటుంబానికి 2 లక్షల చొప్పున రుణమాఫీ చేస్తామని తెలపడం జరిగిందని స్పష్టం చేశారు. అదేవిధంగా నిర్ణీత గడువు 12-12-2019 నుంచి 09-12-2023 వరకు ఈ ఐదు సంవత్సరాలలో రైతులు తీసుకున్న రుణం మాఫీ చేస్తామని మార్గదర్శకాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. అందులో భాగంగానే మొదటి విడతగా లక్ష రూపాయలు, రెండోవ విడత లక్షన్నర వరకు, మూడో విడతగా రెండు లక్షల రూపాయలు చేయడం జరిగిందన్నారు. ఏ రాష్ట్రం కూడా ఇప్పటి వరకు రుణమాఫీ ఇంతలా చేయలేదని, కేవలం కాంగ్రెస్ ప్రభుత్వమే చేసిందని ఆయన అన్నారు. రుణమాఫీ చేయడంలో ఎక్కడ కూడా అవినీతి జరగలేదని అన్నారు. ఎవరికి అయితే రుణం మాఫీ అవ్వలేదో వారికోసం ప్రత్యేకంగా వ్యవసాయ అధికారులను నియమించడం జరిగిందని, సమస్య వచ్చిన నెల రోజుల్లో పరిష్కరిస్తామని జివో లో స్పష్టంగా చెప్పడం జరిగిందని, టిఆర్ఎస్ ప్రభుత్వం గడిచిన 5 సంవత్సరాలలో రేషన్ కార్డు ఇవ్వలేదని, రేషన్ కార్డు లేనివారికి రుణమాఫీ కాలేదని, అదేవిధంగా వివరాలు ఎవరైనా తప్పుగా వుంటే వారికి మాఫీ అవ్వలేదని, వీటన్నింటినీ త్వరలో పరిష్కరిస్తామని ఆయన తెలిపారు. టిఆర్ఎస్ నాయకులు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన జివో పూర్తిగా చూడకుండా అబదప్పు మాటలు మాట్లాడుతున్నారని ఆయన మండిపడ్డారు. అదేవిధంగా సొసైటీ బ్యాంక్ లు కోడ్ బ్యాంకింగ్ తో లింక్ లేకపోవడం వల్ల వారికి మాఫీ కలేవని, వీటన్నింటిని కూడా ప్రభుత్వం నైపుణ్యం గల సాఫ్ట్వేర్ ద్వారా పరిష్కరిస్తామని, ప్రభుత్వం దాదాపు ఇరవై లక్షల కుటుంబాలకు రైతు రుణమాఫీ చేయడానికి సిద్ధంగా వుంది అని తెలిపారు. పది సంవత్సరాలు టిఆర్ఎస్ పరిపాలించి ప్రజలకు ఏమి చేయలేదని తెలుపుతూ ఇప్పుడు ప్రభుత్వానికి, కాంగ్రెస్ పార్టీకి మంచి పేరు వస్తుందని, రైతులు ఆనందంగా వున్నారని తట్టుకోలేక బిఆర్ఎస్ నాయకులు రైతులను తప్పుదోవ పట్టిస్తూ ధర్నాలు చేస్తున్నారన్నారు. మతి స్థిమితం లేకుండా టిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతున్నారనీ ఆయన అన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు కూడా రైతులకు రుణమాఫీ చేయించే విధంగా వారి ఇంటికి వెళ్లి సమస్యలు తెలుసుకుంటున్నారని, హరీష్ రావుకు సిగ్గు వుంటే వెంటనే రాజీనామా చేయాలని భూపతి రెడ్డి అన్నారు. గతంలో పది సంవత్సరాలలో రైతు బంధు పేరుతో రోడ్లకు, గుట్టలకు డబ్బులు ఇచ్చిన ఘనత టిఆర్ఎస్ ప్రభుత్వానిదన్నారు. అంతేకాకుండా లిక్కర్ స్కాం చేయడం, అవగాహన లేకుండా ప్రాజెక్టులు నిర్మించడం ఇది టిఆర్ఎస్ నాయకుల పని అని ఆయన మండిపడ్డారు. కేసీఆర్ కు దుర్మార్గపు ఆలోచనలు వున్నాయని ప్రజలు కేసీఆర్ మోసాలను గమణించారని ఆయన అన్నారు. మహిళకు ఉచిత బస్సు సౌకర్యం ఇచ్చామని, 500 గ్యాస్ సిలిండర్ ఇచ్చామని, ఉచిత విద్యుత్ ఇస్తున్నామని, రైతు రుణమాఫీ చేశామని, త్వరలో ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని ఆయన అన్నారు. టిఆర్ఎస్ నాయకులు ఇకపై బుద్ధి తెచ్చుకొని ప్రభుత్వం చేసిన పనులు చూసి కుమిలిపోకుండ ప్రజాసేవలో వుండాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కేశ వేణు, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు రత్నాకర్, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు అంతరెడ్డి రాజారెడ్డి, జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు ముప్ప గంగారెడ్డి, జిల్లా ఎన్ ఎస్ యు వై అధ్యక్షుడు వేణు రాజ్, జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు సంతోష్, జిల్లా ఓబీసీ అధ్యక్షుడు నరేందర్ గౌడ్, కార్పొరేటర్ గడుగు రోహిత్, శ్రీనివాస్, గంగారెడ్డి, ఉమ్మాజీ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలల ఆకస్మిక తనిఖీ చేసిన డిఐఈఓ రవికుమార్



**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**

నిజామాబాద్ పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల (ఖిల్లా), ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల లను శనివారం జిల్లా ఇంటర్ విద్య అధికారి తిరుమలపూడి రవికుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.కళాశాలలలో అడ్మిషన్ల ప్రక్రియ ఆన్లైన్ నమోదు, విద్యార్థుల ఫోటోలు, సంతకాలను ఆన్లైన్లో నిక్షిప్తం చేయడం తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా రెండు కళాశాలలో అకాడమిక్ మరియు అడ్మిషన్ల పై పూర్తిస్థాయిలో సమీక్ష నిర్వహించారు. కళాశాలలలో మొక్కలను నాటాలని, నాటిన మొక్కలను పరిరక్షించాలని ఆయా కళాశాలలో ప్రిన్సిపాల్ ను ఆదేశించారు. పేద, బడుగు, బలహీన, మైనారిటీ వర్గాల విద్యార్థులు అభ్యసిస్తున్నందున వారి అభ్యున్నతికి కృషి చేయాలని ప్రిన్సిపాల్ లను ఆదేశించారు. అలాగే కళాశాలలలో విద్యార్థులు క్రమశిక్షణ పాటిస్తూ ప్రతిరోజు కళాశాలకు హాజరయ్యే విధంగా ప్రోత్సహించాలని అన్నారు. ప్రతి విద్యార్థి, విద్యార్థినిపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ విద్యాబోధన జరిగేలా చూడాలని అన్నారు. ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల, ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయా కళాశాలల ప్రిన్సిపాల్ లు, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అత్యాచారానికి పాల్పడి హత్య చేసిన దుండగులను బహిరంగంగా శిక్షించాలి

**ఐద్వా జిల్లా కార్యదర్శి సుజాత**





**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**

కలకత్తాలో డ్యూటీలో ఉన్న డాక్టర్ అత్యాచారానికి హత్యకు పాల్పడ్డ దుండగులను బహిరంగంగా శిక్షించాలని ఐద్వా జిల్లా కార్యదర్శి సుజాత డిమాండ్ చేశారు. నిజామాబాద్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆందోళన కార్యక్రమానికి మద్దతుగా ఐద్వా మద్దతు ప్రకటించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి సుజాత మాట్లాడుతూ డాక్టర్ పై హత్యాచారానికి హత్యకు పాల్పడిన వాళ్లని బహిరంగంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. దేశంలో కులము,మతం,ఉన్నవాడు,లేనివాడు,తాగుబోతోడు,తిరుగుబోతుడు అనే తేడా లేకుండా కేవలం వాళ్ల ప్రాణాలను కాపాడడమే నా బాధ్యతని భావించే ఒకే లక్ష్యంతో పనిచేసే వ్యక్తి ఎవరైనా ఉన్నారంటే అది కేవలం డాక్టర్లు మాత్రమే అని అన్నారు. డాక్టర్లకు కూడా రక్షణ కల్పించకపోతే సమాజానికి అర్థం లేదని అన్నారు. దేశంలో రోజురోజుకీ హత్యలు, హత్యాచారాలు,దాడులు పెరిగిపోతున్నాయని,మహిళలకు రక్షణ కల్పించే విషయంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. వయసుతో సంబంధం లేకుండా మత్తు పదార్థాలకు అలవాటు పడి చిన్నపిల్లల్ని, వృద్ధుల్ని, మహిళల్ని గుడిలో,బడిలో,రోడ్లపైన ఆఖరికి డ్యూటీలో ఉన్న డాక్టర్లపై కూడా విచ్చలవిడిగా,మృగాలుగా ప్రవర్తిస్తుంటే ప్రాణాలు తీస్తుంటే నిర్భయ, దిశ, ఫోక్సో చట్టాలు ఉండి కూడా ఎవరికి న్యాయం జరిగే పరిస్థితి మన దేశంలో లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం దాన్ని కప్పిపుచ్చేందుకు ఒక్కరిని తెరపై చూపిస్తూ నేనే అత్యాచారం చేశాను అని బహిరంగంగా చెప్పడంలో దాగి ఉన్న లొసుగు ఏంటో తేల్చాల్సిన అవసరం ఉందన్నారు.అమ్మాయి పై జరిగింది గ్యాంగ్ రేప్ అని,దీన్ని కప్పిపుచ్చి జనాల్ని మబ్బ పెట్టే ప్రయత్నం ఎందుకు చేస్తుందో సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు.లేదంటే దేశ వ్యాప్తంగా కూడా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఐద్వాగా హెచ్చరిస్తున్నాం అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు అనిత,నగర నాయకురాలు వనజ,మాధవి పాల్గొన్నారు.

# జిల్లా క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో ప్రాతినిధ్యం వహించడం గర్వకారణం

- నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి



**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్**

నిజామాబాద్ జిల్లాకు చెందిన క్రీడాకారులు ఆయా క్రీడాంశాలలో అంతర్జాతీయ స్థాయిలో ప్రాతినిధ్యం వహించడం జిల్లాకే గర్వకారణం అని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి అన్నారు. డాక్టర్ కవిత రెడ్డి సౌజన్యంతో జిల్లా ఫుట్బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి 10వ మహిళల ఫుట్బాల్ టోర్నీలో భాగంగా రెండవ రోజు పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో కొనసాగుతున్న మ్యాచ్ లకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లా కేంద్రం ఎంతోమంది క్రీడాకారులను జాతీయ అంతర్జాతీయ స్థాయిలో ప్రాతినిధ్యం వహించే దిశగా తీసుకెళ్లేందుకు తొలి వేదికగా నిలవడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. జిల్లా కేంద్రంలో క్రీడా వసతి సౌకర్యాల కొరతతో పాటు శిక్షకుల లేని ఉన్నప్పటికీ ఎంతో మంది క్రీడాకారులను స్వయం ఆసక్తితో క్రీడాకారులను తీర్చిదిద్దుతున్న శిక్షకులను ప్రత్యేకంగా అభినందించారు. ఇందులో భాగంగా జిల్లా నుంచి హాకీ క్రీడాంసంలో యెండల సౌందర్య భారతదేశ జట్టుకు వైస్ కెప్టెన్ గా, జిల్లా కేంద్రం నుంచి మొదటి ఒలంపియన్, అర్జున అవార్డు గ్రహీత నిఖత్ జరీన్, ఇంటర్నేషనల్ బాక్సింగ్ మెడలిస్ట్ గా మహమ్మద్ హుసాముద్దీన్ ప్రపంచ దేశాలలో భారత జట్టు తరఫున అంతర్జాతీయ స్థాయిలో ప్రాతినిధ్యం వహించిన గుగులోత్ సౌమ్య జిల్లా నుంచి అంతర్జాతీయ స్థాయికి ఎదగడం ఎంతో గర్వకారణమని ఆయన తెలిపారు. అంతర్జాతీయ ఫుట్బాల్ క్రీడాకారిణి సౌమ్యను తీర్చిదిద్దిన కోచ్ గొట్టిపాటి నాగరాజును, జిల్లా ఫుట్బాల్ అసోసియేషన్ ను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. అంతేకాకుండా డాక్టర్ కవిత రెడ్డి తన విధులను నిర్వహిస్తూ టోర్నీ నిర్వహణకు తన వంతు సహా సహకారం అందిస్తున్న ఆమెను అభినందించారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకొని మ్యాచ్ ను ప్రారంభించారు. నిజామాబాద్ జట్టుకు కోచ్ భక్తపాల్, మేనేజర్ గా మహమ్మద్ అజ్మత్ ఖాన్, అసిస్టెంట్ కోచ్ లుగా వ్యవహరిస్తున్నారు. ఈ టోర్నీ నిర్వహణలో జిల్లా ఫుట్బాల్ సంఘం అధ్యక్ష కార్యదర్శులు మీర్ ఫరూక్, మొహమ్మద్ జావీద్, వైస్ ప్రెసిడెంట్ ఖలీద్, జాయింట్ సెక్రెటరీ అన్వర్, గిరి, సురేష్, నరేష్, తుకారాం పాల్గొన్నారు.

# బోధన్ లో కొవ్వొత్తులతో శాంతి ర్యాలీ...

**టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్**




పశ్చిమబెంగాల్ రాష్ట్రంలో వైద్యురాలిని అత్యాచారం చేసి, హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలంటూ హిందూ సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ చేసి నిరసన తెలిపారు. బోధన్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా నుండి కొత్త బస్టాండ్ మీదుగా తిరిగి అంబేద్కర్ చౌరస్తా వరకు కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హిందు సంఘాల నాయకులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పట్నం మహేందర్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలసిన శేరి సతీష్ రెడ్డి

**టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి**

మేడ్చల్ మల్కాజిగిరి ఇంచార్జ్ పట్నం మహేందర్ రెడ్డి ని వారి నివాసంలో శేరి సతీష్ రెడ్డి కూకట్పల్లి నియోజకవర్గ మాజీ అధ్యక్షులు మర్యాద పూర్వకంగా కలసి పుష్పగుచ్చం, అందించి, శాలువాతో సత్కరించారు.. కూకట్పల్లి నియోజక వర్గం లో జరిగే అభివృద్ధి కార్యక్రమాల గురించి చర్చ జరిగింది. ఇక పై అధికారిక కార్యక్రమాలు ఏమి జరిగినా ఇన్చార్జి మంత్రి మహేందర్ రెడ్డి , కూకట్ పల్లి నియోజకవర్గం ఇన్చార్జి బండి రమేష్ తప్ప కుండా పాల్గొంటారని మహేందర్ రెడ్డి తెలియ జేశారు.



# మహిళలపై జరుగుతున్న అకృత్యాలకు కారణం విచ్చలవిడి మద్యం వ్యాపారమే

- బహుజన లెఫ్ట్ మహిళా సదస్సులో రాష్ట్ర కన్వీనర్ సబ్బని లత ఆందోళన

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**

మహిళలపై రోజురోజుకు జరుగుతున్న అకృత్యాలకు కారణం విచ్చలవిడి మద్యం వ్యాపారమైననని, వైన్స్ షాపుల పక్కనే పర్మిట్ రూంలకు పర్మిషన్ ఇచ్చి ఓపెన్ బార్లుగా మార్చి బహుజన శ్రామిక ప్రజలను శాశ్వతంగా మద్యానికి బానిసలుగా మార్చడంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వానికి, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎలాంటి తేడా కనిపించడంలేదని బహుజన లెఫ్ట్ మహిళా సంఘం రాష్ట్ర కన్వీనర్ సబ్బని లత విమర్శించారు. రాష్ట్ర వ్యాప్తంగా 6 సంవత్సరాల పాప నుంచి అరవై సంవత్సరాల అవ్వపై జారుతున్న అత్యాచారాలు, హత్యలకు కారణం విచ్చలవిడి మద్యం వ్యాపారమే ప్రధాన కారణమని బహుజన లెఫ్ట్ మహిళా సంఘం రాష్ట్ర కన్వీనర్ సబ్బని లత ఆందోళన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని టిఎన్జీవో భవన్ లో బహుజన లెఫ్ట్ మహిళా సంఘం ఆధ్వర్యంలో జరిగిన జిల్లా సదస్సులో అమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఎటు చూసినా మద్యం ఏరులై పారుతుందన్నారు. ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ వాగ్దానం చేసిన ప్రకారం బెల్ట్ షాపులను వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా నిజామాబాద్ జిల్లా కేంద్రంలో బెల్ట్ షాపులు, వైన్స్ షాపుల పక్కనే పర్మిట్ రూంలు, ఓపెన్ బార్లుగా విచ్చలవిడిగా అమ్మడం వల్ల ఎంతో భవిష్యత్తు ఉన్న యువకులు మద్యానికి బానిసై విచక్షణ జ్ఞానం కోల్పోయి మద్యం మత్తులో మహిళలపై అఘాయిత్యాలు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల కాలంలో ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో పది మంది మహిళలపై అత్యాచారాలు, హత్యలు జరగడం చూస్తే ఆందోళన కలుగుతుందన్నారు. మహిళలపై అఘాయిత్యాలకు, రోడ్డు ప్రమాదాలకు తొంబై శాతం మద్యం సేవించి వాహనాలు నడిపే వారి వల్లనే జరుగుతున్నట్లు పోలీసులే స్వయంగా ప్రకటిస్తున్నారని ఆమె చెప్పారు. వైన్స్ షాపుల పక్కనే ఏర్పాటు చేసిన పర్మిట్ రూంలను నియంత్రించాలని, జిల్లాలో విచ్చలవిడిగా సాగుతున్న బెల్ట్ షాపులన మూసివేయాలని మహిళాలోకం ఉద్యమించాలని సబ్బని లత పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం జిల్లా నాయకురాలు ఎ. కె. లతా, బహుజన శ్రామిక మహిళా సంఘం జిల్లా కన్వీనర్ ఆశబాయి,బహుజన లెఫ్ట్ మహిళా సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు స్వాతి, నగర నాయకులు జీజాబాయి, శాంతబాయి, రాధా, సోనీ తదితరులు పాల్గొన్నారు.



# ఆక్వాటిక్ లో రెండు కాంశ్య పతకాలు సాధించిన విద్యార్థి తేజస్ కుమార్‌ను అభినందించిన ఎమ్మెల్యే కృష్ణా రావు

**టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి**

ఆగస్టు 11వ తేదీన ఒడిశా భువనేశ్వర్ లో జరిగిన 40వ సబ్ జూనియర్ 50వ జూనియర్ నేషనల్ ఆక్వాటిక్ ఛాంపియన్ షిప్ పోటీల్లో కూకట్పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ ఫిరోజ్ గూడా కు చెందిన పదవ తరగతి బేగంపేట్ హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ లో చదువుతున్న తేజస్ కుమార్ 50, 100 మీటర్ల బటర్ ఫ్లై విభాగంలో రెండు కాంస్య పథకాలు అలాగే 200 మీటర్స్ బట్టర్ ఫ్లై విభాగంలో ఒక సిల్వర్ మెడల్ గెలుచుకున్నారు... ఈ సందర్భంగా ఆ విద్యార్థిని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు క్యాంపు కార్యాలయంలో అభినందించారు.. ఆయన మాట్లాడుతూ క్రీడల్లో కూకట్పల్లికి చెందిన విద్యార్థులు జాతీయ అంతర్జాతీయ స్థాయిలో ఎంతో ప్రతిభ కనబరుస్తున్నారని ఇందుకు ఎంతో సంతోషంగా అలాగే తల్లితండ్రులు కూడా పిల్లల ఆసక్తిని గమనించి క్రీడల పట్ల ప్రోత్సహిస్తే వారు అంతర్జాతీయ స్థాయిలో ఖ్యాతి పొందుతారని అంతే కాకుండా క్రీడలు వారు మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదపడుతుందని తెలిపారు.. క్రీడలను గత పదిఏళ్ల నుంచి నియోజకవర్గంలోని అనేక మౌలిక సదుపాయాలు కల్పిస్తూ వచ్చామని ఇవన్నీ కూడా ప్రజలు ఉపయోగించుకోవాలని పిలుపునిచ్చారు...







# సేవ్ హిందూస్ ఇన్ బంగ్లాదేశ్, జస్టిస్ ఫర్ మౌమిత డెబెంథ్

## సీనియర్ పాత్రికేయులు తెల్ల హరి కృష్ణ ఆధ్వర్యంలో..

## హిందువులపై జరుగుతున్న దాడులకు నిరసనగా కొవ్వొత్తు లతో ర్యాలీ...



టైమ్స్ ఆఫ్ వార్త – కూకట్ పల్లి

సేవ్ హిందూస్ ఇన్ బంగ్లాదేశ్ నినాదంతో కూకట్ పల్లి లో హిందూ సంఘాలు రోడ్డెక్కాయి. రిజర్వేషన్లపై బంగ్లాదేశ్ లో చెలరేగిన అల్లర్లు మతం రంగు పూసుకుని మైనార్టీలో ఉన్న హిందువులపై, హిందూ దేవాలయాలపై జరుగుతున్న దాడులను తక్షణమే ఆపాలని, హిందువులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేస్తూ హిందూ సంఘాలు అన్ని ఏకమై కూకట్ పల్లి బిజెపి పార్టీ ఆఫీస్ వీధిలో జెండా సర్కిల్ దగ్గర నుంచి ర్యాలీ నిర్వహించారు. కూకట్ పల్లి జండా సర్కిల్లో మానవహారం ఏర్పాటు చేసి హిందువులను రక్షించాలని నినాదాలు చేస్తూ, ప్లే కార్డ్స్ పట్టుకొని జెండా సర్కిల్ దగ్గర నుంచి బజరంగ్ టెంపుల్, రామాలయం టెంపుల్, శివాలయం టెంపుల్ మరియు నైనా హాస్పిటల్ దగ్గర నుంచి మళ్లీ జెండా సర్కిల్ దగ్గర వారికి వచ్చి కొవ్వొత్తులను వెలిగించి ర్యాలీని ముగించారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి సీనియర్ పాత్రికేయులు తెల్ల హరికృష్ణ, కూతురు సురేష్ కుమార్, విష్ణు, గురుమూర్తి, డి బాలాజీ, యాదమ నాగేష్, ఎండి ఆదిల్, రాకేష్, కృష్ణ, మహేష్, శేఖర్, శ్రీను, కూకట్పల్లి జెండా సర్కిల్ అమావాస్య అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించే సభ్యులు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తున్న వెస్ట్ బెంగాల్ కోల్కతా లోని ఆర్ జె కార్ మెడికల్ కళాశాల ఆసుపత్రి ఆవరణ లో 31సం ల పీజీ విద్యార్థిని పై పాశవికంగా జరిగిన అత్యాచార ఘటనకు నిరసనగా ఈ ర్యాలీని నిర్వహిస్తూ, ఈ సందర్భంగా తెల్ల హరికృష్ణ మాట్లాడుతూ "వైద్యో నారాయణో హరిః" మన దేశంలో వైద్యున్ని ఒక దైవం గా భావిస్తారు, నిస్వార్థం గా తమ ప్రాణాలను సైతం లెక్క చెయ్యకుండా కొవిడ్ లాంటి మహమ్మారి నుంచి ఈసమాజాన్ని కాపాడిన వైదులు దైవం తో సమానం అని, ఆ సమయం లో ఎందరో వైద్యులు తమ ప్రాణాలను సైతం కోల్పోయారని, అలాంటి ఒక గొప్ప వృత్తి లో ఉన్న డాక్టర్ ని కిరాతకం గా చిత్ర హింసలు పెట్టి మానభంగం చేసి చంపటం అనే ఈ అసాంఘిక ఘటన పట్ల సంతాపం తెలపటమే కాకుండా జండా సర్కిల్ వద్ద కొవ్వొత్తులను వెలిగించి సంతాపం తెలపటం జరిగింది...

# యదేచ్చగా ప్రభుత్వ భూమి కబ్జా

- చోద్యం చూస్తున్న రెవెన్యూ అధికారులు
- ప్రభుత్వ భూమిని పరిరక్షించాలంటూ సిపిఐ నాయకుల డిమాండ్




టైమ్స్ ఆఫ్ వార్త – ఎల్బీనగర్ ప్రతినిధి:

ప్రభుత్వ భూములను కబ్జాదారులు యదేచ్చగా ఆక్రమించుకొని కబ్జాలకు పాల్పడుతున్న రెవెన్యూ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని సిపిఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల యాదిరెడ్డిలు మండిపడ్డారు. అసలు ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో ప్రభుత్వ భూములను పరిరక్షించే రెవెన్యూ వ్యవస్థ ఉందా లేదా అనే అనుమానాన్ని సిపిఐ నాయకులు వ్యక్తం చేశారు. ఇబ్రహీంపట్నం మండలం నాగాన్ పల్లి రెవెన్యూ సర్వేనెంబర్ 189 లో గల 179 ఎకరాల 33 గుంటలు, సర్వేనెంబర్ 281లో 480 ఎకరాల పక్క వెంచర్లకు ప్రభుత్వ భూమిలో నుండి 100 ఫీట్ల రోడ్డు వేయడానికి పనులు చేపట్టడం జరిగిందని, ఈ విషయంపై ఇబ్రహీంపట్నం ఆర్డీవో నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరించడం బాధాకరం అన్నారు. గతంలో పరిసర ప్రాంతాల గ్రామ ప్రజలకు పొజిషన్ ఇవ్వడం జరిగిందని అందుకు తాము అభ్యంతరం చెప్పబోమన్నారు. వందల కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూములు దారా దత్తం అవుతున్నాయని వాటిపై చర్యలు తీసుకోకపోతే సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఎర్రజెండాలు పాతి గుడిసెలు వేసుకొని భూ పోరాటానికి పిలుపునిస్తామని హెచ్చరించారు. భూ కబ్జాలకు పాల్పడుతుంది ఎంతటి వారైనా వారిపై రెవెన్యూ అధికారులు క్రిమినల్ కేసులు నమోదు చేసి కబ్జాకు గురైన భూమిని స్వాధీనం చేసుకోవాలని లేని పక్షంలో పదివేల మందితో ఇబ్రహీంపట్నం ఆర్డిఓ కార్యాలయాన్ని ముట్టడిస్తామని సిపిఐ నాయకులు హెచ్చరించారు. కార్యక్రమంలో రాష్ట్ర సమితి సభ్యులు కావలి నరసింహ, పానుగంటి పర్వతాలు, ఇబ్రహీంపట్నం మండల కార్యదర్శి ములుగు నరసింహ, కౌన్సిలర్ పబ్బతి లక్ష్మణ్, మాజీ కౌన్సిలర్ అజ్మీర్ హరి సింగ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# రుణమాఫీ చేశాం..రాజీనామా చెయ్యండి..

- హరీష్ రావుకు సవాల్ విసిరిన మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు



టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్

రైతులకు రుణమాఫీ చేస్తే రాజీనామా చేస్తానన్న మాజీ మంత్రి హరీశ్‌రావు విదేశాలకు పారిపోయారని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ విమర్శించారు. శుక్రవారం మండలంలోని రుద్రారంలో మున్నూరుకాపు భవనం ప్రారంభించి మాట్లాడారు. ఇచ్చిన మాటకు కట్టుబడి కాంగ్రెస్ రైతులకు రుణమాఫీ చేసిందన్నారు. త్వరలోనే గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమ ంలో మాజీ ఎంపీపీ అరుణ, రుద్రారం మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు ఆకుల ప్రవీణ్, మాజీ సర్పంచ్‌లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు. అలాగే పాపన్నపేట మండల పరిషత్ కార్యాలయంలో లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం పాపన్నపేట సుభాష్ చంద్రబోస్ విగ్రహం వద్ద కేటీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. ఆడపడుచులను అవమానించిన కేటీఆర్‌ను తెలంగాణలో తిరుగనివ్వబోమని హెచ్చరించారు. అనంతరం పాపన్నపేటలో ఇటీవల మరణించిన జకీర్ కుటుంబాన్ని పరామర్శించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ రైతు కమిటీ జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గోవింద్ నాయక్, మాజీ జెడ్పీటీసీ మల్లప్ప, జిల్లా అధికార ప్రతినిధి శ్రీకాంతప్ప, నాయకులు పాల్గొన్నారు.

# తనువు - మనస్సు - ఆత్మను ఏకం చేసేదే యోగ

- జిల్లా స్థాయి యోగ ఛాంపించి ముగింపు లో అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్
- విజయవంతంగా ముగిసిన జిల్లా స్థాయి యోగాసన పోటీలు



టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ స్పోర్ట్స్

యోగాసనాల ద్వారా తనువు, మనస్సు, ఆత్మను ఏకం చేస్తుందని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా అన్నారు. తెలంగాణ యోగసన స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 5వ జిల్లా స్థాయి యోగాసన స్పోర్ట్స్ ఛాంపియన్ షిప్ 2024 ముగింపు కార్యక్రమానికి అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ధన్పాల్ మాట్లాడుతు యోగ అంటే తనువు, మనస్సును, ఆత్మను ఏకం చేసే ఒకే సాధనం యోగ అని, యోగ అంటే వ్యాయామ సాధనల సమాహారాల ఆధ్యాత్మిక రూపం అని, ఇది హిందూత్వ అధ్యాత్మిక సాధనలలో ఒక భాగం అని చెప్పారు. ధ్యానయోగం ఆధ్యాత్మిక సాధనకు, మానసిక ఆరోగ్యానికి చక్కగా తోడ్పడుతుందన్నారు. యోగ అనేది ఆనాడు దేవతల, మునుల, మహర్షుల కాలం నుంచి మనం చూస్తున్నాం అని, పరమశివుని దగ్గర నుంచి మొదలుకొని స్వామి వివేకానంద, బుద్ధుడు, మన దేశ ప్రధాని నరేంద్ర మోదీ, రామ్ దేవ్ బాబా లాంటి మహానుభావులు యోగ యొక్క ప్రాముఖ్యతను ప్రపంచ దేశాలకు చాటి చెప్పడం జరిగిందన్నారు. బిజెపి కేంద్రంలో అధికారంలోకి వచ్చాక జూన్ 21యోగ డే ను ఇంటర్నేషనల్ యోగ డే గా జరుపుకునే విదంగా 177 దేశాలు ఐక్యరాజ్య సమితిలో అంగీకారం తెలపడం జరిగిందని, ప్రచుర్యంలోకి తేవడం జరిగిందని, యోగను మన జీవనశైలిలో ఒక బాగాంగా మార్చుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని ఆయన సూచించారు. మన పిల్లలకు కూడా చిన్నప్పటినుంచే యోగ, స్పోర్ట్స్ నేర్పించడం వల్ల వారు మానసికంగా, శారీరకంగా, దృడంగా, ఉల్లాసంగా, ఆరోగ్యావంతమైన జీవనాన్ని గడిపే ఆస్కారం ఉంటుందన్నారు. కేంద్ర ప్రభుత్వం బిజెపి అధికారంలోకి వచ్చాక యువత చెడు మార్గాలకు వ్యాసనాలకు బానిసలుగా అవుతున్నారని నరేంద్రమోదీ ఖేలో ఇండియా, నెహ్రు యువకేంద్రాల ధ్వరా, స్పోర్ట్స్ విభాగల ధ్వరా, స్వచ్చంద యోగ సెంటర్ల ద్వారా యోగ ప్రాముఖ్యతను తెలియజేస్తూ ఉచిత యోగ సెంటర్లను, క్రీడలను కేంద్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తుందన్నారు. అనంతరం ప్రతిభావంతు లైన యోగ విజేతలకు ప్రతిభ పురస్కారాలు, మెడల్స్ బహుకరించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకుడు బస్వాపురం లక్ష్మి నర్సయ్య, యోగ గురువు రామ్ చందర్, రామ్ రెడ్డి, బాల శేఖర్, సంగీత, సాయిలు, పాల్గొన్నారు.

# ఎడపల్లి పిహెచ్సిలో వైద్యులు నల్లబ్యాడ్జీలతో నిరసన, ర్యాలీ

- నిందితులను కఠినంగా శిక్షించాలి : డా.శాహిస్తా పిర్దోస్

టైమ్స్ ఆఫ్ వార్త – ఎడపల్లి







పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలోని కోల్ కత్తా నగరంలో జూనియర్ వైద్యురాలిపై అత్యాచారం చేసి, హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని ఎడపల్లి పిహెచ్సి వైద్యులు, సిబ్బంది డిమాండ్ చేశారు. వైద్యురాలు మృతికి నిరసనగా 24గంటలు ఓపి సేవలను దేశ వ్యాప్తంగా నిలిపివేయాలని పిలుపునిచ్చిన సందర్బంగా శనివారం ఎడపల్లి పిహెచ్సిలో వైద్య సేవలు నిలిపి నల్లబ్యాడ్జీలు ధరించి ప్లకార్డులతో నిరసన తెలిపారు. నిందితులను కఠినంగా శిక్షించాలని నినదిస్తూ ర్యాలీ చేపట్టారు. ప్రజలను రక్షించే తమ రక్షణకు చర్యలు చేపట్టాలని ఆమె కోరారు. ఈ సందర్బంగా డాక్టర్ శాహిస్తా పిర్దోస్ మాట్లాడుతూ... వైద్యులపై దాడులను ఉపేక్షించేది లేదని, నిందితులను కఠినంగా శిక్షించాలని ఆమె తెలిపారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయుర్వేదిక్ డాక్టర్ వెంకటేష్, స్టాఫ్ నర్స్ సుమలత, ల్యాబ్ టెక్నిషన్ కృష్ణ మోహన్, ఫార్మాసిస్ట్, ఏఎన్ఎంలు, ఆశవర్కర్లు, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు గురువులు తల్లిదండ్రులు బాధ్యత తీసుకోవాలి

- రంగారెడ్డి జిల్లా కమ్యూనిటీ మొబిలైజింగ్ అధికారి (సి.ఎం.ఓ) కృష్ణయ్య



టైమ్స్ ఆఫ్ వార్త – ఎల్బీనగర్ ప్రతినిధి:

ప్రతి విద్యార్థి జీవితంలో జన్మనిచ్చిన తల్లిదండ్రులు, విద్యాబుద్ధులు నేర్పించిన గురువులు ముఖ్య భూమిక పోషిస్తారని రంగారెడ్డి జిల్లా విద్యాశాఖ కమ్యూనిటీ మొబిలైజింగ్ అధికారి (సిఎంఓ) కృష్ణయ్య అన్నారు. శనివారం అబ్దుల్లాపూర్మెట్ మండలం కుంట్లూరు లో ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల ప్రజా పరిషత్ పాఠశాలలో పేరెంట్స్ మీటింగ్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కృష్ణయ్య మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తల్లిదండ్రులు తమ పిల్లలు ధనవంతులు కావాలని కోరుకోవద్దని పదిమందికి ఆదర్శంగా నిలిచేలా ఉన్నత స్థాయికి ఎదగాలని కలలు కనాలన్నారు. స్వాతంత్ర దినోత్సవం రోజు భారతదేశానికి శాంతి మార్గంలో స్వాతంత్ర్యం తీసుకువచ్చిన జాతిపిత మహాత్ముని చిత్రపటానికి పూలమాలవేసి ఆయన సేవలను త్యాగాలను స్మరించుకుంటామని, కోటీశ్వరుల చిత్రపటాలకు కాదన్నారు. ప్రతి విద్యార్థి తల్లిదండ్రులు రోజులో గంట సమయం తమ పిల్లలకు కేటాయించి టీచర్లు బోధించిన పాఠాలు ఇంటి వద్ద పిల్లలు చేయవలసిన హోం వర్క్ గురించి అడిగి తెలుసుకోవాలన్నారు. విద్యార్థుల చదువుపట్ల పూర్తి బాధ్యత టీచర్లపై వేయకుండా తల్లిదండ్రులు కూడా బాధ్యత తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో నెలకొన్న పలు సమస్యలను విద్యార్థుల తల్లిదండ్రులు ఆయన దృష్టికి తీసుకెళ్లగా త్వరలోనే సమస్యల పరిష్కారానికి చొరవ చూపుతామన్నారు. అనంతరం కృష్ణయ్య అబ్దుల్లాపూర్మెట్ మండల విద్యాశాఖ అధికారి వెంకట్ రెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ రాజేశ్వరి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు లతో కలిసి విద్యార్థులకు అందజేస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. పిల్లలకు నిత్యం కూరల్లో కాయగూరలనే వాడకుండా వంటల్లో ఆకుకూరలను ఉపయోగించి బలవర్ధకమైన ఆహారాన్ని విద్యార్థులకు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సురేఖ వాణి, శ్రీదేవి, భాగ్యమ్మ, సతీష్ కిషన్, శ్రీనివాస్, మురళీకృష్ణ, విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పోడు భూముల అర్హతలను ప్రజా ప్రతినిధులతో చర్చించి గుర్తించండి

## మంత్రులు కొండా సురేఖ, ధనసరి సీతక్క



టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి– బైండ్ల లక్ష్మణ్

పోడు రైతుల ప్రయోజనాలు దెబ్బతినకుండా, వారి ఉపాధికి భంగం కలగకుండా అటవీశాఖ మార్గదర్శకాలను అనుసరిస్తూ పోడు భూముల రక్షణకు కృషి చేయాలని అటవీ, పర్యావరణ, గ్రామీణాభివృద్ధి శాఖాల మంత్రులు కొండా సురేఖ, ధనసరి సీతక్క లు అధికారులను ఆదేశించారు. శనివారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం నుండి జిల్లాల కలెక్టర్లు అటవీశాఖ అధికారులు, ఏజెన్సీ ప్రాంత ప్రజా ప్రతినిధులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ పోడు భూముల్లో సాగుచేసుకుంటున్న రైతు కుటుంబాలు సున్నితమైన పరిస్థితుల్లో అటవీశాఖ అధికారులకు ఎలాంటి హానీ తలపెట్టవద్దనీ, క్రమశిక్షణా చర్యలకు గురికావద్దని మంత్రి సురేఖ సూచించారు. పోడు భూములను సాగుచేసుకుంటున్న రైతుల హక్కులను కాపాడడంలోనూ, అటవీశాఖ భూములను కాపాడే విధులను నిర్వర్తిస్తున్న అటవీ అధికారులకు రక్షణ కల్పించడంలోనూ ప్రభుత్వం ఎంతో సమన్వయంతో ముందుకు సాగుతున్నదని మంత్రులు అన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరించి ఏళ్ళుగా పోడు భూములను సాగుచేసుకుంటున్న రైతు కుటుంబాల విషయంలో ఎలాంటి ఇబ్బంది లేదని, వ్యవసాయం పేరుతో మార్గదర్శకాలకు, చట్టాలకు విరుద్ధంగా కొత్తగా పోడు భూములను గుర్తించి ఆయా ప్రాంతాల ప్రజా ప్రతినిధులతో చర్చించి చర్యలు తీసుకోవాలని కలెక్టర్లకు సూచించారు. మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కలెక్టర్ కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతూ. ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు పోడు భూముల పరిష్కారానికి కృషి చేస్తామని, ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ వెంకటేశ్వర్లు, డిఎఫ్ఓ జోజి, గిరిజన సంక్షేమ అధికారి నీలిమ తదితరులు పాల్గొన్నారు..

# జ్యోతి బాపూలే విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జడ్జి తిరుపతి

టైమ్స్ ఆఫ్ వార్త – మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి





మహబూబాబాద్ కోర్టు అదనపు జూనియర్ సివిల్ జడ్జి తిరుపతి శని వారం జిల్లా కేంద్రంలోని పత్తిపాక రోడ్డులో గల బాలుర జ్యోతి బాపూలే విద్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించి అక్కడ విద్యార్థులకు అందుతున్న టువంటి సౌకర్యాలను గురించి ఆరాతీశారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ వంట గదితో పాటు స్టోర్ రూమ్ మరియు పిల్లల బాత్రూ ములు స్వయంగా పరిశీలించానని అక్కడ ఉన్న అపరిశుభ్రత ఇతర విషయాల గురించి సంబంధిత ప్రిన్సిపల్, ఉపాధ్యాయులుకు తగు సలహాలు సూచనలు ఇవ్వడం జరిగిందన్నారు. తిరిగి మళ్లీ వారం పది రోజుల్లో హాస్టల్ సందర్శించినప్పుడు ఇప్పుడు చూసినటువంటి లోపాలన్నింటిని సరిదిద్దవాల్సిందిగా ఆదేశించినట్లు తెలిపారు. ప్రతి నెల జిల్లా పరిధిలోని మొత్తం అన్ని రకాల వసతి గృహాల సందర్శించి అక్కడు న్న వసతులపై తగు చర్యల నిమిత్తం నివేదికలు అధికారులకు జిల్లా కలెక్టర్ కు పంపించడంతోపాటు తెలంగాణ రాష్ట్ర హైకోర్టుకు మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తికి సమర్పించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం పిల్లలకు చట్టాల పైన అవగాహన కల్పించడం జరిగింది. చిన్న పిల్లల చేత మారకద్రవ్యాలను అక్రమరవాణా చేయించడం, వాటికి అలవాటు చేయడం వలన తమ ఆరోగ్యాలను నాశనం చేసుకోవడమే కాకుండా పోలీసు వారి చేతిలో చిక్కి బావి జీవితాలను ఆగం చేసుకుంటున్నారని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జితో పాటు చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ దాసరి నాగేశ్వరరావు, న్యాయవాదులు మహేందర్, బాలాజీ, కళాశాల ప్రిన్సిపల్ రాజేష్, వార్డెన్ తదితరులు పాల్గొన్నారు..





## హత్యాచారం గావించబడిన డా మౌమితా దేబ్ నాథ్‌కు ఘన నివాళులు

- దోషులను కఠినంగా శిక్షించి బహిరంగంగా ఉరితీయాలి...
- ఆకాంక్ష ఫౌండేషన్ చైర్మన్ చిట్నీడి వెంకట రామారావు డిమాండ్



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

శనివారం రోజున స్థానిక కూకట్ పల్లి వివేకానంద విగ్రహం ముందు మౌమిత చిత్రపటానికి పూలమాలవేసి కొవ్వొత్తులతో నివాళులు అర్పించారు. డాక్టర్ మౌమీత దేబ్ నాథ్ పై అత్యాచార చేసిన దోషులను బహిరంగంగా ఉరితీయాలని, మహిళలపై జరుగుతున్న అత్యాచారాలకు చరమగీతం పాడాలి, ఆకాంక్ష ఫౌండేషన్ వ్యవస్థాపకులు చిట్నీడి వెంకట రామారావు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ ఎర్ర యాకన్న, ఆటో యూనియన్ అధ్యక్షులు శంకర ట్రావెల్స్, మణి, డి మొబైల్ షాప్ యాజమాన్యం రాఘవేంద్ర, స్థానికులు రమేష్, పరమేశ్వర్ రెడ్డి, రాంబాబు, నవీన్, మహేష్, తదితరులు పాల్గొన్నారు..

## రేషన్ డీలర్లను తెలంగాణ ప్రభుత్వ పరిధిలో తీసుకురావాలి?

- రేషన్ షాపులు ద్వారా గతంలో 9 రకాల నిత్యవసర వస్తువులను పంపిణీ చేసేది
- ప్రస్తుతం బియ్యం మాత్రమే పంపిణీ చేస్తున్నాం
- హమాలీల ఖర్చు..బియ్యం తరుగు గోనె సంచుల ఖర్చులను డీలర్లే భరిస్తున్నారు.
- రాష్ట్ర ప్రభుత్వం తమ సమస్యలను సానుకూలంగా పరిష్కరించి ఆదుకోవాలి
- తెలంగాణ రాష్ట్ర డీలర్ల అసోసియేషన్ నాయకులు ఎలాగల రాజయ్య పిలుపు



టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

తెలంగాణ రాష్ట్రంలోని 17,200 రేషన్ డీలర్లు ఎదుర్కొంటున్న సమస్యలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం సానుకూలంగా స్పందించి పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర డీలర్ల అసోసియేషన్ రాష్ట్ర నాయకులు, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు కోరారు.

ఈనెల 27న రంగారెడ్డి జిల్లా పటాన్ చెరువు లో రాష్ట్రస్థాయి రేషన్ డీలర్ల సమావేశం నిర్వహించబడుతుందని తెలంగాణ రాష్ట్ర రేషన్ డీలర్ల నాయకులు, యాదాద్రి భువనగిరి జిల్లా రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షులు ఎలాగల రాజయ్య శనివారం తెలిపారు.ఈ మేరకు అతనితోపాటు రాష్ట్ర కార్యదర్శి రేపాక కృష్ణారెడ్డి,టిపిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నాక్ ప్రమోద్ కుమార్,భువనగిరి మున్సిపల్ కౌన్సిలర్ పడిగల ప్రదీప్, సామాజిక కార్యకర్త బాలేష్‌లు రాష్ట్ర ఆర్అండ్‌బి శాఖామంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని హైదరాబాదులోని మంత్రి నివాసంలో కలిసి నిర్వహించబడుతున్న రాష్ట్రస్థాయి రేషన్ షాపుల డీలర్ల సమావేశానికి రావాలంటూ ఆహ్వాన పత్రాన్ని అందించారు. అంతేగాక మంత్రికి శాలువ కప్పి సన్మానించి పుష్పగుచ్ఛాలను అందజేశారు. ఈ సందర్భంగా రేషన్ డీలర్ల రాష్ట్ర నాయకులు రాజయ్య మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో డీలర్లు ఎదుర్కొంటున్న 22 డిమాండ్ల పరిష్కారం కోరుతూ మూడు నెలలపాటు నిరవధిక సమ్మెకు దిగామని, ఐనప్పటికీ నాటి నిరంకుశ కెసిఆర్ ప్రభుత్వం మొండిగా వ్యవహరించి తమ సమ్మెను ఉక్కు పాదంతో అణిచివేసిందని తెలిపారు. సమ్మెనాటి మూడు నెలల డీలర్ల కమిషన్ కూడా కెసిఆర్ ప్రభుత్వం చెల్లించలేదని ఆయన మంత్రి ముందు ఆవేదన వ్యక్తపరిచారు. గతంలో ప్రజల సంక్షేమం కోసం నిర్వహించబడుతున్న రేషన్ షాపుల ద్వారా తొమ్మిది రకాల వస్తువులను పంపిణీ చేసే వారమని. ప్రస్తుత పరిస్థితులలో కేవలం బియ్యం మాత్రమే ప్రజలకు అందజేస్తున్నామని రాజయ్య వివరించారు. అద్దె షాపులలో ఉంటూ, తమ దుకాణాల దగ్గరికి బియ్యం లోడ్ లారీల నుండి దిగుమతి చేసుకొనే అమాలీల ఖర్చుతో పాటు బియ్యం తరుగు ఖర్చు, గోనె సంచుల ఖర్చు డీలర్లే భరించాల్సి వస్తుందని, ఏత వాత ప్రతి డీలర్ కు నెలకు కేవలం 8000 వేల రూపాయల కమిషన్ కూడా రావటం లేదని రాజయ్య వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చేందుకు డీలర్లు అందరం కృషి చేశామని ఆయన మంత్రితో తెలిపారు. ఈ పరిస్థితులలో రాష్ట్ర ప్రభుత్వం తమిళనాడు ప్రభుత్వ%శీ% అనుసరిస్తున్న తరహాలో రేషన్ డీలర్లకు ప్రభుత్వం పరిధిలో తీసుకు వచ్చేందుకు రాష్ట్ర క్యాబినెట్ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో చర్చించాలని రాజయ్య కోరారు. అంతేగాక రేషన్ షాపులను మినీ బజార్లుగా మార్చి అన్ని వస్తువులు ప్రభుత్వ ఆధీనంలో విక్రయించేందుకు ప్రభుత్వం కృషి చేయాలని వారు మంత్రులతో కోరారు. అంతేగాక ప్రతి డీలర్ కు ప్రతినెల 5000 రూపాయల గౌరవ వేతనంతో పాటు సముచితమైన కమిషన్ ఇప్పించేందుకు మంత్రి కోమటిరెడ్డి చొరవచూపాలని విన్నవించారు. ఈ రాష్ట్ర స్థాయి డీలర్ల సమావేశానికి 17 200 రేషన్ డీలర్లు పాల్గొననున్నారని ఆయన తెలిపారు.

## బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో హాష్ ఆయిల్ విక్రయిస్తున్న అల్ల సింహాచలం అనే వ్యక్తిని అరెస్ట్..

- 10లక్షల 33వేలు విలువ గల 1292 గ్రాముల
- హాష్ ఆయిల్ బాటిల్స్ పట్టివేత...డీసీపీ సురేష్ కుమార్..




టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

టీజీఏఎన్ బి (తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో) బాలానగర్ పోలీసులు సంయుక్తంగా నిర్వహించిన ఆపరేషన్ లో 10లక్షల 33వేలు విలువ గల 1292గ్రాముల హాష్ ఆయిల్ (258బాటిల్స్)ను స్వాదీనం పరుచుకుని నిందితుడు అల్ల సింహాచలం (27),రిమాండ్ కు తరలించినట్టు డీసీపీ సురేష్ కుమార్ తెలిపారు.షాపూర్ నగర్ లోని బాల నగర్ డీసీపీ కార్యాలయంలో మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు డీసీపీ సురేష్ కుమార్.గత రెండేళ్ల నుండి అరకులో తక్కువ ధరకు హాష్ ఆయిల్ ను కొనుగోలు చేసి,హైదారాబాద్ కు తీసుకొచ్చి ఎక్కువ ధరకు సింహాచలం అమ్ముతున్నట్లు తెలిపారు. నిందుతునితో సహా నలుగురు కొనుగోలుదారులను కూడా అదుపులో తీసుకున్నట్లు తెలిపారు. అందులో యూసఫ్ గూడ కు చెందిన షిండే సాయి చరణ్,బన్నీ ఉదయ్ భాను,అమీర్ పెట్ కు చెందిన రాపర్తి ఉదయ్,ఉప్పల్ కు చెందిన వికాస్ గా గుర్తించారు.ఆల్ల సింహాచలం తో పాటు మరో ఏడుగురు డ్రగ్ సప్లేయర్స్ పరారీలో ఉన్నారని గుర్తించామని,ప్రస్తుతం వారు పరారీ లోనున్నట్లుగా తెలిపారు.

## ఓటర్ల జాబితా సవరణను పక్కాగా చేపట్టాలి..



మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్


టైమ్స్ అఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి - బైండ్ల లక్ష్మణ్

జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు.హైదరాబాద్ నుంచి రాష్ట్ర ఎన్నికల కమిషనర్ సుదర్శన్ రెడ్డి శనివారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఓటర్ జాబితా సవరణపై దిశానిర్దేశం చేయగా కలెక్టరేట్ నుంచి కలెక్టర్, ముఖ్య అధికారులు పాల్గొన్నారు.హేతుబద్ధంగా ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ చేపట్టేందుకు సిద్ధంకావాలని కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు.స్పెషల్ సమ్మరీ రివిజన్ (ఎస్ఎస్ఆర్-2025)లో భాగంగా బూత్ స్థాయి అధికారుల (బీఎల్వో) ద్వారా ఇంటింటా జాబితాల పరిశీలన చేపట్టాలన్నారు.ఏటా జనవరి, ఏప్రిల్, జులై, అక్టోబరు 1, తేదీల్లో కొత్త ఓటర్ల నమోదు చేపడుతున్నట్లు వివరించారు. యువ ఓటర్ల నమోదుపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని ఆర్డిఓ లను ఆదేశించారు.బూత్ స్థాయి అధికారులకు శిక్షణను అందించి ఇంటింటి సర్వే చేపట్టాలని సూచించారు. మార్గదర్శకాలు పాటించేలా చర్యలు చేపట్టాలన్నారు. ఎస్ఎస్ఆర్-2025లో భాగంగా కొత్త ఓటర్ల నమోదు, పేర్ల తొలగింపు, చిరునామాల మార్పు, చేర్పుల్లో ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాలు కచ్చితంగా పాటించాలని కలెక్టర్ సూచించారు. జాబితా నుంచి మృతుల వివరాల తొలగింపునకు మరణ ధ్రువీకరణ పత్రం లేదా పంచనామా రికార్డులు తప్పనిసరిగా చూపాలని చెప్పారు. ఈ వివరాలను రాజకీయ పార్టీల ప్రతినిధులకు వివరించేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులతో తప్పనిసరిగా సమావేశం ఏర్పాటుచేయాలని వివరించారు.ఓటరు జాబితాలో సాంకేతికంగా ఎలాంటి తప్పులు లేకుండా, ఓటరు సవరణ, మార్పులు చేర్పులు వంటివి చేపట్టి ఈ నెలాఖరులోగా సిద్ధం చేయాలని అధికారులును ఆదేశించారు. జిల్లాలో గ్రామం, మండలం వారిగా క్షేత్రస్థాయిలో అధికారులు పర్యవేక్షించి ఓటరు లిస్టులో పేర్ల నమోదు, వాటిలో మార్పులు, చేర్పులను చేయాల్సి ఉంటే పక్కాగా నిర్వహించాలని వివరించారు. అలాగే గ్రామాలు, వార్డుల్లో సంబంధిత అధికారులు పర్యవేక్షించిచే సమయంలో ఆయా చోట్ల చనిపోయిన ఓటర్లను గుర్తించి వారి వివరాలను ఓటరు జాబితా నుండి తొలగించాలని, ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిన వారి పేర్లను తొలగించే ముందు వారి కుటుంబ సభ్యులకు నోటీసులు ఇచ్చి వారం రోజుల గడువు తర్వాత పేర్లను తొలగించాలని, జాబితాలో ఫొటో తప్పుగా నమోదు అయిన వాటిపై చర్యలుతీసుకోవాలని అన్నారు. స్పెషల్ సమ్మరి రివిజన్ పై వచ్చే ఆదేశాలను పాటించాలని సూచించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ వెంకటేశ్వర్లు, , మెదక్ ఆర్ డి ఓ రమాదేవి మెదక్ తాసిల్దార్ శ్రీనివాస్ శివంపేట తాసిల్దార్ తదితరులు పాల్గొన్నారు.

## బాల్కొండ రైతులకు సీఎం రేవంత్ రెడ్డి ఎందుకు శిక్ష వేశారు..?

- ఇచ్చిన హామీ ప్రకారం బాల్కొండ రైతులకు రుణమాఫీలో తీవ్ర అన్యాయం
- కెసిఆర్ చేసిన రుణమాఫీలో పావులా వంతు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం చేయలేదు
- తండ్రి లాంటి కేసీఆర్ కంటే ఎక్కువ చేస్తారనుకున్న రేవంత్ రెడ్డి రైతును మోసం చేశారు
- ఏం సాధించారని కాంగ్రెస్ నాయకులు సంబరాలు చేసుకుంటున్నారు
- కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న అన్న పెద్దలు పోచారం శ్రీనివాస్ రెడ్డి ఇప్పుడు సమాధానం చెప్పాలి
- ఇంట్లో కూర్చుంటే రుణమాఫీ రాదు.. నాయకులపై ఒత్తిడి పెంచాల్సిందే
- పోరుబాట ఇంతటితో ఆగదు.. రుణమాఫీ చేయకుంటే రైతు ఉద్యమమే
- వేల్పూరు ఎక్స్ రోడ్ వద్ద రైతులతో ధర్నాలో బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి




కాంగ్రెస్ ఇచ్చిన హామీ ప్రకారం రైతు రుణమాఫీ విషయంలో బాల్కొండ నియోజకవర్గ రైతులకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎందుకు శిక్ష వేశారని మాజీమంత్రి, బాల్కొండ నియోజకవర్గ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎలాంటి షరతులు లేకుండా రైతు రుణ మాఫీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. శనివారం బీ అర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బాల్కొండనియోజక వర్గంలో రైతులతో ధర్నా కార్యక్రమాన్ని వేల్పూరు ఎక్స్ రోడ్ లో పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతులు ప్లా కార్డ్ లతో బేషరతుగా వెంటనే రుణ మాఫీ చేయాలని, సి ఎం డౌన్ డౌన్, రైతు భరోసా ఇవ్వాలని నిరసన తెలిపారు. రోడ్డు పై బైఠాయించారు. ఈ సందర్భంగా వేముల ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఎంతో ఆవేదనతో, బాధతో మాకు రుణ మాఫీ కాలేదని ఈ రోజు రైతులు రోడ్డు ఎక్కే పరిస్థితి నెలకొన్నదన్నారు. రేవంత్ రెడ్డి నమ్మించి మోసం చేసినాడనీ, గాలి మాటలు మాట్లాడి రైతులను మళ్ళీ కలెక్టరేట్ చుట్టూ తిప్పుతున్నారని అన్నారు. కాంగ్రెస్ వల్ల మోసపోయి దేవుడు లాంటి కేసీఆర్ ను కాదని గెలిపిస్తే రాష్ట్ర వ్యాప్తంగా రైతులను రోడ్డు మీద కూర్చోబెట్టిన ప్రభుత్వం మీది అని, రైతును రాజును చేసేందుకు రైతు వేదికలు కట్టిన ప్రభుత్వం మాది అని అన్నారు. రైతుల కాళ్ళకు ముళ్ళు కుచ్చినా పంటితో తీయాలని ఆనాడు కేసీఆర్ మాకు చెప్పారని అన్నారు. ఆనాడు కేసీఆర్ లక్ష రూపాయలు మాఫీ చేశారని, రేవంత్ రెడ్డి రెండు లక్షలు మాఫీ చేస్తానని నమ్మించి మోసం చేసి, ఓట్లు వేసిన ప్రజలను నమ్మించి గొంతు కోశావన్నారు. డిసెంబర్ 9 తారీఖు వరకు మాఫీ అని మొదటి సారి మాట తప్పారని రేవంత్ రెడ్డిని అసెంబ్లీలో ప్రశ్నిస్తే వంద రోజుల్లో చేస్తాం అని రెండవ సారి మాట తప్పారన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఓట్లు అడిగారని, ఈ సారి గెలిపిస్తే 6 గ్యారెంటీ 13 హామీలు నెరవేరుస్తామని చేయలేదని, 15 ఆగస్టు లోపు చేస్తామని చెప్పి ఏ ఊరుకు పోతే ఆ ఊరిలో దేవుడి మీద ఒట్టు పెట్టినావనీ, యాదద్రి లక్ష్మి నరసింహ స్వామీ, సమ్మక్క సారక్క, సిద్దుల గుట్ట, బాసర, కొమురవెల్లి మల్లన్న, రామప్ప శివ లింగం, జూబ్లీహిల్స్ పెద్దమ్మ తల్లి మీద ఓట్లు పెడితే నమ్మి ప్రజలు ఓట్లు వేసిమూడో సారి 16 ఆగస్టు వరకు లిస్ట్ ఇవ్వకుండా మాట తప్పారని ఆరోపించారు. రాష్ట్రంలో 70 లక్షల మంది రైతులు ఉంటే 60 లక్షల మంది లోన్ తీసుకుంటే 44 లక్షల మందికి కుటుంబానికి ఒకరి చొప్పున ఉన్నారనీ, రూ.40 వేల కోట్లు రావాల్సి అండగా రూ.31 వేల కోట్ల ఇస్తామని చెప్పి బడ్జెట్ లో 25 వేల కోట్లు ఇచ్చి ఆగస్టు 15న రూ.17,900 కోట్లు మాత్రమే రుణ మాఫీ చేశారన్నారు. మాఫీ కానీ రైతుకు ఎవరైనా రాని వాళ్ళు ఉంటే కలెక్టరేట్ పోవాలనీ చెప్పటం విడ్డూరంగా ఉందని అన్నారు. ఇదిలా ఉండగా రాష్ట్రంలో 22 లక్షల మందికి రుణ మాఫీ కాలేదన్నారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో 379,000 మందికి లోన్ తీసుకుంటే 1,70,000 మందికి మాఫీ చేశారనీ, ఇంకా మిగిలిన 2,04,000 మందికి మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో బీ అర్ ఎస్ ఆధ్వర్యంలో ఉద్యమం ఉధృతం చేస్తామని అన్నారు. ఇకపోతే ఇటీవల జరిగిన రుణమాఫీలో జిల్లాకు రూ .1281కోట్లు మాత్రమే మాఫీ చేశారని తెలుపుతూ 2016 - 17 లో కేసీఆర్ లక్ష లోపు చేస్తే రూ.1571కోట్లు మాఫీ అయ్యాయని గుర్తు చేశారు. 8 ఏళ్ల క్రితం కేసీఆర్ చేసిన దాంట్లో చారాణ భాగం కూడా రేవంత్ రెడ్డి చేయలేదని ఆరోపించారు. అయితే బాల్కొండ నియోజక వర్గంలో 47,070 మంది రైతులు ఉంటే అందులో నుంచి 15,849 మందికి రుణ మాఫీ కాగా ఇంకా మిగిలిన 31,221 మందికి రుణ మాఫీ కాలేదని ఎత్తిపట్టారు. అదేవిధంగా అంక్సా పూర్ లో 1,840 మంది ఉండగా 250 మందికి కూడా కాలేదని గుర్తు చేశారు. సక్రమంగా రుణమాఫీ చేయమని అంటుంటే రేవంత్ రెడ్డి ఒకే వేదికపై 4 రకాల మాటలు మాట్లాడారని అన్నారు. మొత్తం రూ.31000 కోట్ల రుణం మాఫీ అని మళ్ళీ రూ.17900 కోట్లు చేశామని, రుణమాఫీ పూర్తి అయిందని, ఎవరికైన రాకుంటే కలెక్టరేట్ ఆఫీస్ లలో అప్లై చేసుకోవాలని పొంతన లేని మాటలు మాట్లాడుతున్నారని అన్నారు. కెటిఆర్ అన్నట్టు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మానసిక స్థితి పై ప్రజల్లో అనుమానాలు ఉన్నాయి అని అన్నారు. హరీష్ రావు ఛాలెంజ్ విసరడంతోనే ఈ మాత్రం రుణమాఫీ చేశారని, ఆగస్టు 15 లోపు 6 గ్యారంటీలు, 13 హామీలు అమలు చేయకుంటే రాజీనామా చేస్తా అని హరీష్ రావు అంటే ఏ హామీ పూర్తిగా నెరవేర్చకుండా రాజీనామా చేయమని అనడం హాస్యాస్పదం అన్నారు. ప్రజల మద్దతుతో కేసీఆర్ పోరాటంతో ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం ఏర్పడితేనే నువ్వు సి.ఎం అయ్యావాని గుర్తు చేసుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## భాదిత కుటుంబానికి పరామర్శ

టైమ్స్ఆఫ్ వార్త-వర్ధన్నపేట:



వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం కొత్తపల్లి గ్రామంలో బూర్గు మొగిలి మృతిచెందగా, శనివారం పి.ఏ.సి.ఎస్ ఛైర్మన్ రాజేష్ ఖన్నా మొగిలి భౌతికదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబాన్ని పరామర్శించి, రూ.4000 వేల ఆర్థిక సహాయం అందించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ కమ్మగోని సుధాకర్, గౌడ కుల పెద్దమనిషి తాల్లపెళ్ళి యాదగిరి, కృష్ణ చారి, రాజబాబు, శంకర్ పాల్గొన్నారు.

## భవిష్యత్తులో రోజుకు 25 గంటలు?

భవిష్యత్తులో రోజుకు 25 గంటలు ఉండనున్నాయట. ఎందుకంటే భూమి నుంచి చంద్రుడు నిదానంగా దూరం అవుతున్నాడట. చంద్రుడు%ౌ %సూర్యుని చుట్టూ తిరిగే వేగం కాలక్రమేణ తగ్గుతోందట. ఇలాగే కొనసాగితే భూమి, చంద్రుని మధ్య ధూరం పెరిగి వెన్నెల రాత్రుల తగ్గొచ్చని శాస్త్రవేత్తల అంచనా. విస్కాన్సిస్-మాడిసన్ విశ్వవిద్యాలయ బృందం నిర్వహించిన పరొశోధన ప్రకారం చంద్రుడు సంవత్సరానికి 3.8 సెంటీ మీటర్ల చొప్పున భూమి నుంచి దూరం జరుగుతున్నాడు. ఇలాగే కొనసాగితే 200 మిలియన్ సంవత్సరాల కాలంలో భూమిపై రోజుకు 25 గంటలు ఉండే అవకాశం ఉందని పరిశోధనలో వెల్లడయింది. 1.4 బిలియన్ సంవత్సరాల క్రితం భూమి మీద రోజుకు 18 గంటలు ఉండేవి. వాతావరణ మార్పు, భూమి, చంద్రుని మధ్య దూరం పెరిగి నెమ్మదిగా రోజుకు 24 గంటలకు చేరింది. కానీ రానున్న కాలంలో 24 గంటలు కాస్తా 25 గంటలయ్యే అవకాశం ఉందంటున్నారు. ఆ కాలాన్ని మనం చూడలేము. ఎందుకంటే దానికి దాదాపు 200 బిలియన్ సంవత్సరులు పడుతుందని అంచనా.

జనరల్ న్యూస్
GENERAL NEWS

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

ఆదివారం,
18-08-2024



## మాదిగ జర్నలిస్టుల ఫోరం కరపత్రం ఆవిష్కరణ

టైమ్స్ ఆఫ్ వార్త - నాగారం



ఈనెల 21న హైదరాబాద్ రవీంద్ర భారతిలో జరిగే తెలంగాణ మాదిగ జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర ప్రథమ మహాసభను జయప్రదం చేయాలని కోరుతూ శనివారం నాగారం మండల కేంద్రంలో కరపత్రం ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో మాదిగ జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర నాయకులు దున్నపోతుల లక్ష్మణ్ అందే జానీ ప్రసాద్ మండల నాయకులు దేవరకొండ నవీన్ గుండ్ల తిరుపతి సుంకరి లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## కమిటీ ఏర్పాటు చేస్తాం..
## సమ్మె విరమించండి : కేంద్రం

**న్యూఢిల్లీ:** కోల్‌కతాలో వైద్యురాలి హత్యాచారానికి నిరసనగా దేశ వ్యాప్తంగా నిరసన సాగిస్తున్న వైద్యులు తక్షణం సమ్మె నిలిపివేయాలని కేంద్రం సూచించింది. వైద్యుల భద్రతకు తీసుకోవాల్సిన చర్యలపై కమిటీని ఏర్పాటు చేస్తామని ప్రకటించింది. ఈ మేరకు కేంద్ర ఆరోగ్య మంత్రిత్వశాఖ ప్రకటన చేసింది. దేశంలో సీజనల్ వ్యాధులైన డెంగీ, మలేరియా, వంటి వ్యాధులు ప్రబలు తున్న నేపథ్యంలో ప్రజారోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని వెంటనే విధుల్లో చేరాలని విజ్ఞప్తి చేసింది. అత్యవసరం కాని వైద్య సేవలను 24 గంటల పాటు నిలిపివేస్తున్నట్టు భారత వైద్య సంఘం (ఐఎంఏ) ప్రకటించడంతో దేశంలో అన్ని ఆస్పత్రుల్లో ఓపీ సేవలు నిలిచిపోయాయి. ఈ నేపథ్యంలో కమిటీ ఏర్పాటు చేస్తామని కేంద్రం హామీ ఇచ్చింది.

## సీఎం డిప్యూటీ సీఎం చిత్రపటాలకు పాలాభిషేకం

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్





అసెంబ్లీ ఎన్నికలలో భాగంగా రైతులకు రెండు లక్షల రూపాయల వరకు పంట రుణాలను మాఫీ చేస్తానని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ లో భాగంగా విడతల వారీగా రుణాలను మాఫీ చేస్తూ ఆగస్టు 15వ తేదీన 2 లక్షల రూపాయల రుణమాఫీని చేసిన సందర్భంగా మండల పరిధిలోని రావినూతల గ్రామానికి చెందిన లావూరి తోల్య శనివారం రావినూతల కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క చిత్రపటాలకు పాలాభిషేకం చేసి తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామ శాఖ అధ్యక్షుడు వట్టికుండ రామకృష్ణ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల్లో భాగంగా రుణమాఫీ ని పూర్తి చేసిందని దీనిపై ప్రతిపక్షాలు కావాలని రాద్ధాంతం చేస్తున్నాయని, రైతులకు ఎల్లప్పుడూ అండగా ఉండేది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కొమ్మినేని నాగేశం,ఎస్కే జానీ, ఎస్.కె జమాలుద్దీన్ ,భూక్యభద్రు నాయక్ ,శీను,ఆవునూరి సత్యనారాయణ, శ్రీ పాటి నాగరాజు, మోతిలాల్ ,లాజర్ శ్రీను, కొత్తపల్లి రవి, సాదు,తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు
# గురువులు, తల్లిదండ్రులు బాధ్యత తీసుకోవాలి

- రంగారెడ్డి జిల్లా కమ్యూనిటీ మొబిలైజింగ్ అధికారి (సి.ఎం.ఓ) కృష్ణయ్య

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:



ప్రతి విద్యార్థి జీవితంలో జన్మనిచ్చిన తల్లిదండ్రులు, విద్యా బుద్ధులు నేర్పించిన గురువులు ముఖ్య భూమిక పోషిస్తారని రంగారెడ్డి జిల్లా విద్యాశాఖ కమ్యూనిటీ మొబిలైజింగ్ అధికారి (సిఎంఓ) కృష్ణయ్య అన్నారు. శనివారం అబ్దుల్లాపూర్మెట్ మండలం కుంట్లూరు లో ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల ప్రజా పరిషత్ పాఠశాలో పేరెంట్స్ మీటింగ్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కృష్ణయ్య మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తల్లిదండ్రులు తమ పిల్లలు ధనవంతులు కావాలని కోరుకోవద్దని పదిమందికి ఆదర్శంగా నిలిచేలా ఉన్నత స్థాయికి ఎదగాలని కలలు కనాలన్నారు. స్వాతంత్ర దినోత్సవం రోజు భారతదేశానికి శాంతి మార్గంలో స్వాతంత్ర్యం తీసుకువచ్చిన జాతిపిత మహాత్ముని చిత్రపటానికి పూలమాల వేసి ఆయన సేవలను త్యాగాలను స్మరించుకుంటామని, కోటీశ్వరుల చిత్రపటాలకు కాదన్నారు. ప్రతి విద్యార్థి తల్లిదండ్రులు రోజులో గంట సమయం తమ పిల్లలకు కేటాయించి టీచర్లు బోధించిన పాఠాలు ఇంటి వద్ద పిల్లలు చేయవలసిన హోంవర్క్ గురించి అడిగి తెలుసుకోవాలన్నారు. విద్యార్థుల చదువుపట్ల పూర్తి బాధ్యత టీచర్లపై వేయకుండా తల్లిదండ్రులు కూడా బాధ్యత తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో నెలకొన్న పలు సమస్యలను విద్యార్థుల తల్లిదండ్రులు ఆయన దృష్టికి తీసుకెళ్లగా త్వరలోనే సమస్యల పరిష్కారానికి చొరవ చూపుతామన్నారు. అనంతరం కృష్ణయ్య అబ్దుల్లాపూర్మెట్ మండల విద్యాశాఖ అధికారి వెంకట్ రెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ రాజేశ్వరి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు లతో కలిసి విద్యార్థులకు అందజేస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. పిల్లలకు నిత్యం కూరల్లో కాయగూరలనే వాడకుండా వంటల్లో ఆకుకూరలను ఉపయోగించి బలవర్ధకమైన ఆహారాన్ని విద్యార్థులకు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సురేఖ వాణి, శ్రీదేవి, భాగ్యమ్మ, సతీష్ కిషన్, శ్రీనివాస్,మురళీకృష్ణ, విద్యార్థుల తల్లిదండ్రులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## కలకత్తాలో వైద్య విద్యార్థిని హత్యపై సమగ్ర విచారణ జరిపించాలి

- దుండగులను కఠినంగా శిక్షించాలి
- పి.డి.ఎస్.యు.రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నరసింహారావు
- ఆర్జీకార్ ఘటనను నిరసిస్తూ పి.డి.ఎస్.యు.ర్యాలీ

టైమ్స్ఆఫ్ వార్త-ఉమ్మడి వరంగల్:




కలకత్తా రాష్ట్రంలో ట్రైనీ వైద్య విద్యార్థినీపై అత్యాచారం చేసి, హత్యచేసిన ఘటనపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిచే సమగ్ర విచారణ జరిపి, దోషులను కఠినంగా శిక్షించాలని పి.డి.ఎస్.యు.రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నరసింహారావు కేంద్ర ప్రభుత్వాన్ని, పశ్చిమ బెంగాల్ రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. శనివారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో పి.డి.ఎస్.యు.జిల్లా కమిటి ఆధ్వర్యంలో కలకత్తాలోనీ ఆర్జీకార్ హాస్పిటల్ లో ట్రైనీ వైద్య విద్యార్థీనీపై జరిగిన హత్యచారాన్ని నిరసిస్తూ జె.ఎన్.టి.యు.హెచ్. కళాశాల నుండి అర్.టి.ఓ.ఆఫీస్ వరకు భారీర్యాలీతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నరసింహారావు మాట్లాడుతూ...78 సంవత్సరాల స్వాతంత్ర భారత దేశంలో ప్రభుత్వాలు నేటికి విద్యార్థినిలకు, మహిళలకు రక్షణ కల్పించడంలో విఫలమయ్యారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలో మద్యం, డ్రగ్స్, అశ్లీల చిత్రాలు, బూతు సాహిత్యాలను పూర్తిస్థాయిలో అరికట్టకుండా దిశా, నిర్భయ లాంటి చట్టాలెన్ని తెచ్చిన ఉపయోగం ఏమిటని పాలకులను ప్రశ్నించారు. తక్షణమే పాలకులు స్పందించి అర్జీ కార్ ఘటనకు కారకులైన దుండగులను ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా విచారించి, కఠినంగా శిక్షించాలని, వైద్య విద్యార్థిని కుటుంబాన్ని అక్కడి రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని, ఆఫీసులో, ఇతర అన్ని ప్రదేశాలలో పనిచేస్తున్న మహిళలకు పటిష్టమైన రక్షణ చర్యలు చేపట్టాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు. జిల్లా అధ్యక్షులు బొట్ల గౌతం, మహబూబాబాద్ పట్టణ కార్యదర్శి ఎం.సుహీత, జిల్లా నాయకులు ఎం.శృతి, బి.గణేష్, ఎం.శృతి, పి.రామచంద్రన్, బి.సాయికుమార్, ఓ.దేవేందర్, టి.మల్లికార్జున్, నితిన్, బి.జస్వంత్, జె.రామ్ లాల్, ఏ.అభిలాష్, జి.శ్రీనివాస్, బి.లక్ష్మణ్ పి.డి.ఎస్.యు. మాజీ జిల్లా అధ్యక్షులు పైన యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

# పోలీసులు అనవసర విషయాల్లో జోక్యం చేసుకుంటే తస్మాత్ జాగ్రత్త

- అతిగా వ్యవహరించే పోలీసుల పేర్లతో రెడ్ డైరీ మెయిన్టైన్ చేస్తున్నా
- పోలీసులు మీ చట్టం పరిధిలోనే పనిచేసుకోండి
- ప్రజాస్వామ్యంలో నిలదీసే హక్కు మాకు ఉంది
- ఈ ప్రభుత్వానికి ఏడాది పూర్తయింది.. మరో నాలుగు సంవత్సరాల తర్వాత అధికారం మాదే
- వేల్పూర్ చౌరస్తాలో ఎమ్మెల్యే వేముల రైతులతో బైఠాయింపు
- ఎమ్మార్వో కు వినతి అందజేసిన తర్వాతనే ధర్నా విరమణ







టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ క్రైమ్

పోలీసులు అనవసర విషయాల్లో జోక్యం చేసుకుంటే తస్మాత్ జాగ్రత్త అంటూ నిజామాబాద్ జిల్లా పోలీసులకు మాజీ మంత్రి, బాల్కొండ నియోజకవర్గ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి అల్టిమేట్ వార్నింగ్ ఇచ్చారు. ప్రజాస్వామ్యంలో మాకు అడిగే హక్కు ఉందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. సభ అనంతరం ఎటువంటి షరతులు లేకుండా రైతు రుణమాఫీ అందజేయాలని ముఖ్యమంత్రికి లేఖ రాస్తూ స్థానిక ఎమ్మార్వో ద్వారా లేదా ఆర్డిఓ ద్వారా అక్కడికి చేరవేయాలని డిమాండ్ చేస్తూ వేల్పూర్ చౌరస్తాలో రుణమాఫీ అందని నియోజకవర్గ రైతులతో కలిసి బైఠాయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇచ్చిన మాట నిలబెట్టుకోకుంటే అడిగే హక్కు మాకు ఉందని, ఈ విషయంలో సభల ద్వారా లేదా సోషల్ మీడియా ద్వారా, నాయకులను నిలదీసి, నాయకులను బరి గీసి అడుగుతామని ఆయన సవాలు విసిరారు. అధికారం ఉంది కదా అని పోలీసులు ఏకపక్షంగా వ్యవహరించే తీరును మానుకోవాలని హెచ్చరించారు. ఎప్పుడు మీ రోజులే ఉండవని గుర్తు చేస్తూ ఏడాది పూర్తి కావస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ పాలన మరో నాలుగు సంవత్సరాల తర్వాత తిరిగి టిఆర్ఎస్ పార్టీ దే అధికారం అని ధీమా వ్యక్తం చేశారు. అయితే అతిగా వ్యవహరించే పోలీసులపై వారి పేర్లతో రెడ్ డైరీ ని మైంటైన్ చేస్తున్నానని, సమయం వచ్చినప్పుడు తగిన శాస్తి తప్పదనీ హెచ్చరించారు. ముఖ్యంగా పోలీసులు చట్టం పరిధిలోనే తమ పని తాము చేసుకుంటూ వెళ్లాలని సూచించారు. రాజ్యాంగంలో అడిగే హక్కు ఉందనే విషయాన్ని గుర్తు చేశారు. ప్రజా ప్రతినిధులుగా, ప్రజల కోసం పనిచేసేవాళ్ళముగా నిరంతరం ప్రజల కోసం వారి సంక్షేమం కోసం పనిచేస్తామని తెలిపారు. తమ హక్కులను, సమస్యలను సాధించుకోవడం కోసం దేనికైనా సిద్ధమేనన్నారు. ఈ నేపథ్యంలో రైతు రుణమాఫీ చేయకుంటే రైతు ఉద్యమం తప్పదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రైతుల న్యాయం కోసం ఎప్పుడైనా, ఎక్కడికైనా సిద్ధమేనని ఆయన అన్నారు. అనంతరం స్థానిక పోలీసు ఉన్నతాధికారుల జోక్యంతో స్థానిక ఎమ్మార్వోను పిలిపించి సీఎంకు అందజేయాల్సిన లేఖను రైతులు, మహిళలతో కలిసి ఎమ్మార్వో కు అందజేశారు. అనంతరం నిరసన ధర్నా కార్యక్రమాన్ని విరమించారు.

## ఎడపల్లిలో బంద్ ప్రశాంతం..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



ఎడపల్లి మండలంలో శనివారం బంద్ ను ప్రశాంతంగా నిర్వహించారు. హిందూ సంఘాల నాయకులు ఇచ్చిన పిలుపు మేరకు మండలంలో ప్రజలు స్వచ్ఛందంగా బంద్ పాటించారు. బంగ్లాదేశ్ లోని హిందువులపై జరిగిన మారణహోమంని ఖండిస్తూ అక్కడ ఉన్న హిందూ బంధువులను రక్షించాలని కోరుతూ, ఎడపల్లి హిందూవాహిని ఆధ్వర్యంలో ఎడపల్లి మండలంలో బంద్ పాటించారు. ఈబంద్ లో మండల ప్రజలు స్వచ్ఛందంగా తమ వ్యాపార సంస్థలు, దుకాణాలు, హోటల్లు మూసివేసి బంద్ పాటించారు. మండలంలోని ఎడపల్లి, సాటాపూర్ గేట్, జానకంపేట్, మంగల్ పహాడ్, కుర్నాపల్లి,తదితర గ్రామాల్లో బంద్ జరిగింది. అనంతరం హిందూ సంఘ నాయకులను పోలీస్ లు ముందస్తు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించరు. ఈ కార్యక్రమంలో నాయకులు కందగట్ల రామచందర్, మల్లెపూల శ్రీనివాస్, చైతన్య, రఘు,సాయి,నిశాంత్, తదితరులు పాల్గొన్నారు.




**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948289066

TIMES OF VARTHA (18-08-24)MAA_times of varha main (13-2).qxd 8/18/2024 6:41 AM Page 9





## రామప్ప కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ పార్టీ వేడుకలు

టైమ్స్ఆఫ్ వార్త-ఉమ్మడి వరంగల్:




రామప్ప జూనియర్ కళాశాల డిఫెన్స్ అకాడమీలో శనివారం ఫ్రెషర్స్ పార్టీ వేడుకలు తాండవ్ పేరుతో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి కళాశాల డైరెక్టర్ ప్రిన్సిపాల్ ఐలి కర్ణకర్ గౌడ్ అధ్యక్షత వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హనుమకొండ ఏసీపి దేవేందర్ రెడ్డి, సర్కిల్ ఇన్స్పెక్టర్ సతీష్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఎసిపి దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ... జరిగిన అనుభవాలను మరొక్కసారి విద్యార్థులకు గుర్తు చేస్తూ ఇంటర్మీడియట్ దశలోనే ఒక మంచి గోల్ పెట్టుకుని కష్టపడితే అనుకున్న లక్ష్యాన్ని సాధిస్తారు. చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ, చరవానికి ఎక్కువగా బానిస అవకుండా, చదువు మీద దృష్టి పెట్టాలని, అటు తల్లిదండ్రులకు, ఇటు కళాశాలకు మంచి పేరు తీసుకొని రావాలని విద్యార్థులకు సూచించారు. యువత చేతిలోనే భారతదేశ భవిష్యత్తు ఉందని మరొకసారి గుర్తు చేశారు. విద్యార్థులు ఈ దశలో సక్సెస్ కావడానికి ఒక మంచి ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు రామప్ప అకాడమీ చైర్మన్ అయిలి చంద్రమోహన్, కళాశాల గౌరవ సలహాదారు ఐలీ తేజస్విని, అకాడమిక్ కోఆర్డినేటర్ మల్యాల వినోద్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ తిరుపతి, ఫిజికల్ కోచ్ కమల్, జోనల్ మేనేజర్ పూర్ణచందర్, టీపీటీఫ్ జిల్లా అధ్యక్షులు సునిల్ కుమార్, అడ్మిన్ ఆఫీసర్ సతీష్, అధ్యాపక బృందం రవి కుమార్, చలపతి, విజయ్, మధు, అశోక్, చిరంజీవి, రాజు, అధ్యాపకులు, నాన్ టీచింగ్ అధ్యాపకులు, కళాశాల విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు చేసిన వివిధ నృత్య, సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి.

## బోర్డు తిప్పేసిన సాఫ్ట్‌వేర్ కంపెనీ.. ట్రైనింగ్ పేరుతో రూ.10 కోట్లు టోకరా



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

హైదరాబాద్‌లోని మాదాపూర్‌లో మరో సాఫ్ట్‌వేర్ కంపెనీ బోర్డు తిప్పేసింది. మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అయ్యప్ప సోసైటీ 100 ఫీట్ రోడ్ లో 'ఫ్రైడే అప్ కన్సల్టెన్సీ' పేరుతో కంపెనీని కేటుగాళ్లు నిర్వహించారు. కన్సల్టేషన్ కంపెనీ దాదాపు 600 మందికి పైబడిన నిరుద్యోగుల నుంచి భారీ మొత్తంలో డబ్బులు వసూలు చేసింది. ఒక్కొక్కరి నుంచి రూ.1లక్ష, రూ.50,000 వేల చొప్పున వసూళ్లకు పాల్ప డింది. శిక్షణ ఇచ్చి జాబులు పేరిట సదరు కంపెనీ ప్రతినిధులు నమ్మించి మోసానికి తెగబడ్డారు. శిక్షణ అనంతరం ప్లేస్మెంట్ సైతం ఇప్పిస్తానంటూ నమ్మించి కుచ్చు టోపీ పెట్టారు. ఈ కంపెనీకి హైదరాబాద్‌తో పాటు బెంగళూరు, విజయవాడ కేంద్రాలుగా మరిన్ని బ్రాంచ్‌లు ఉన్నట్లు తెలుస్తోంది. బాధితుల నుంచి సుమారు రూ.10 కోట్లు వసూళ్లు చేసిన సదరు కంపెనీ. ఉన్నపళంగా కార్యాలయానికి తాళం వేసింది. మొత్తం రూ.10కోట్లు వసూలు కాగానే రాత్రికి రాత్రికి బోర్డు తిప్పేశారు. శనివారం ఉదయం ట్రైనింగ్ కోసం వెళ్లిన నిరుద్యోగులు తాళా లు వేసి ఉండటాన్ని చూసి అవాక్కయ్యారు. దీంతో తాము మోసపోయామని గ్రహించిన బాధితులు మాదా పూర్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేపట్టారు. గత కొంతకాలం నుంచి నిరుద్యోగులకు కంపెనీ శిక్షణ ఇచ్చినట్లు బాధితులు వెల్లడించారు. దీని నమ్మి చాలా మంది నిరుద్యోగులు మోసపోయారు. మేనేజర్, ఉన్నత స్థాయి ఉద్యోగులెవరూ కాంటా క్ట్‌లో లేరు. మా డబ్బులు తిరిగి ఇవ్వా లని నిరుద్యోగులు డిమాండ్ చేస్తున్నారు. ఉన్నత స్థాయి ఉద్యోగులు, యజ మాని దొరికితేనే పూర్తి విష యాలు బయటకు వస్తాయని పోలీసులు చెప్పారు.

## క్రీడల వర్సిటీ!

(మొదటి పేజీ తరువాయి)..



ప్రమాణాలుండేలా అప్‌గ్రేడ్ చేయాలని నిర్ణయించారు. హకీంపేటలోని 200 ఎకరాలు దీని ఏర్పాటుకు
అనువుగా ఉందని గుర్తించినట్లు సమాచారం.

### దక్షిణ కొరియాలోనే ఆలోచన

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల దక్షిణ కొరియా పర్యటనలో భాగంగా సియోల్‌లోని కొరియన్ నేషనల్ స్పోర్ట్స్ యూనివర్సిటీని సందర్శించారు. ఇది ప్రపంచంలోనే పేరొందిన స్పోర్ట్స్ యూనివర్సిటీగా ప్రత్యేకత చాటుకుంది. ఇటీవల ముగిసిన పారిస్ ఒలింపిక్స్‌లో దక్షిణ కొరియా మొత్తం 32 పతకాలు గెలుచుకోగా, వాటిలో 16 పతకాలు కొరియన్ నేషనల్ స్పోర్ట్స్ యూనివర్సిటీలో శిక్షణ పొందిన అథ్లెట్లు సాధించినవే! ఇక్కడ శిక్షణ పొంది, పారిస్ ఒలింపిక్స్‌లో ఆర్చరీ విభాగంలో మూడు బంగారు పతకాలు సాధించిన అథ్లెట్ లిమ్ సి-హైయోన్‌ను సీఎం రేవంత్ తన పర్యటనలో కలిసి అభినందించారు. భవిష్యత్తు ఒలింపిక్ చాంపియన్లకు శిక్షణ ఇచ్చేలా తెలంగాణ యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీకి సాంకేతిక భాగస్వాములుగా కొరియన్ నేషనల్ స్పోర్ట్స్ యూనివర్సిటీ సేవలు వాడుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. మణిపూర్ రాజధాని ఇంఫాల్‌లో మోదీ సర్కారు 2018లో నేషనల్ స్పోర్ట్స్ యునివర్సిటీని ఏర్పాటు చేసింది. దేశంలో ఏకైక జాతీయ క్రీడల విశ్వవిద్యాలయం ఇదే. రాష్ట్రాల్లో మాత్రం మొట్టమొదటిసారి తమిళనాడు ఫిజికల్ ఎడ్యుకేషన్, స్పోర్ట్స్ యునివర్సిటీని అక్కడి రాష్ట్ర ప్రభుత్వం 2004లో ప్రారంభించింది. తర్వాత మహారాజా భూపేందర్ సింగ్ స్పోర్ట్స్ యునివర్సిటీని పంజాబ్ ప్రభుత్వం పటియాలాలో 2019లో ఏర్పాటు చేసింది. మధ్యప్రదేశ్, ఢిల్లీ, అసోంల్లోనూ స్పోర్ట్స్ వర్సిటీలను ఏర్పాటు చేశారు. తాజాగా తెలంగాణ ప్రభుత్వ నిర్ణయంతో క్రీడల కోసం ప్రత్యేకంగా విశ్వవిద్యాలయం స్థాపించిన రాష్ట్రంగా తెలంగాణ పేరు గడించనుంది.

## ప్రజలు పరిసరాల పరిశుభ్రత వ్యక్తిగత శుభ్రతను పాటించాలి

### ఆరోగ్యశాఖ అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ అమర్ సింగ్





టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్:

తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ అడిషనల్ డైరెక్టర్ (మలేరియా, ఫైలేరియా) డాక్టర్ అమర్ సింగ్ శనివారం వరంగల్ జిల్లాలోని ఎంజీఎం హాస్పిటల్, రాయపర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఉదయం ఎంజీఎం సూపరింటెండెంట్ ఛాంబర్ లో జరిగిన సమావేశంలో అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ అమర్ సింగ్ మాట్లాడుతూ... సంబంధిత ఎంజీఎం హాస్పిటల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సిబ్బంది సమన్వయం చేసుకుంటూ జిల్లాలోని డెంగ్యూ వ్యాధి ద్వారా ఎలాంటి మరణాలు సంభవించకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎంజీఎంలోని డెంగ్యూ వ్యాధిగ్రస్తులకు అందిస్తున్న చికిత్సను వార్డులలో తిరిగి పర్య వేక్షించారు. ఎంజీఎం లోని బ్లడ్ బ్యాంకులో రక్తనిధి నిలువలు, ప్లేట్లెట్లను వ్యాధిగ్రస్తులకు సరిపోయే విధంగా అందించేందుకు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో భాగంగా వరంగల్ జిల్లాలోని రాయపర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను సందర్శించి, వారి పరిధిలో గల డెంగ్యూ కేసుల వివరాలను తెలుసుకొని వ్యాధిగ్రస్తుల గృహాలను సందర్శించి, వైద్యపరమైన సూచనలు చేశారు. అదేవిధంగా జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులతో జూమ్ మీటింగ్ నిర్వహించి, వరంగల్ జిల్లాలో డెంగ్యూ, మలేరియా వ్యాధి తీవ్రత గురించి తెలుసుకొని తగు సూచనలు చేశారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో యాంటీ లార్వా, దోమల నివారణ పిచికారి మందులను అందుబాటులో ఉంచుకోవాలని వైద్యాధికారులకు సూచించారు. అన్ని గ్రామాల లో డ్రై డే- ఫ్రైడే నిర్వహించాలని తెలిపారు. ఇంటింటి జ్వర సర్వే చేపట్టి జ్వరపీడుతులకు సత్వరం వైద్య సేవలు అందిం చాలని, వ్యాధి ప్రభావిత ప్రాంతాలలో మెడికల్ క్యాంపులను నిర్వహించాలన్నారు. ప్రజలందరూ పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ కాలానుగుణ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. వైద్య సిబ్బంది కూడా అప్రమత్తంగా ఉంటూ తమ విధులను సక్రమంగా నిర్వహిం చాలని తెలిపారు. క్షేత్రస్థాయి పర్యటన అనంతరం జిల్లా కలెక్టర్ సత్య శారదాదేవిని కలిసి జిల్లాలోని సీజనల్ వ్యాధుల పట్ల నివేదిక అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కాజీపేట వెంకటరమణ, ఎంజీఎం సూపరింటెండెంట్ డాక్టర్ మురళి, డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ గోపాల్ రావు, జెడ్ఎమ్ఓ డాక్టర్ సునీల్, ఏడి నాగయ్య, పిఓ డాక్టర్ మోహన్ సింగ్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వనజ, సబ్ యూనిట్ ఆఫీసర్లు మాడిశెట్టి శ్రీనివాస్, అజయ్, విజయేంద్ర కుమార్, యాదయ్య, నందా, సూపర్వైజర్లు సదానందం, రవీం దర్, హెల్త్ అసిస్టెంట్లు కుమారస్వామి, చక్రపాణి, శ్యాం సుందర్, మత్యాస్ తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## గద్దె దిగాల్సింది రేవంతే



(మొదటి పేజీ తరువాయి)..

మారిందని ఆందోళన వ్యక్తంచేశారు. రుణమాఫీ చేయలేక చేతులెత్తేసినందుకు రేవంత్‌రెడ్డి రాజీనామా చేయాల్సిందిపోయి, తన రాజీనామా అడగడంపై హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తంచేశారు.

### రైతుకు మోసం.. దైవానికి ద్రోహం

రేవంత్‌రెడ్డి రైతులను మోసం చేసి.. హిందు, ముస్లిం, క్రిస్టియన్లు నమ్ముకున్న దేవుళ్లకు కూడా ద్రోహానికి పాల్పడ్డాడని మండిపడ్డారు. రేవంత్ పాపం ప్రజలకు శాపం కావద్దని, తాను తీర్థయాత్రకు బయలుదేరుతానని ప్రకటించారు. రుణమాఫీ చేసే దాకా, రైతు భరోసా ఇచ్చేదాకా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని, రేవంత్‌రెడ్డిని వదిలిపెట్టేది లేదని హరీశ్‌రావు హెచ్చరించారు. బీఆర్ఎస్ పక్షాన మరో రైతాంగ ఉద్యమానికి శ్రీకారం చుడతామని చెప్పారు.

## డ్రగ్స్ రహిత తెలంగాణే లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)..

ఆయా దేశాల్లోని యువత నష్టపోతున్నదనీ, వారిని చూసి ఈ దేశంలోని యువత నష్టపోవాలా?అని ప్రశ్నించారు. మాదక ద్రవ్యాల నివారణకు కేంద్రాలున్నాయని వివరించారు. సాధారణ పౌరులుగా మార్చేందుకు డాక్టర్లు, ఇతర సిబ్బంది ప్రయత్నిస్తారని చెప్పారు. కానీ అది అంత సులువు కాదన్నారు. పిల్లల ప్రవర్తనతో పాటు వారు ఏం చేస్తున్నారో గమనించాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందని చెప్పారు. వారిలో ఏమైనా తేడా ఉంటే వెంటనే పోలీసులు, డాక్టర్లను సంప్రదించాలని సూచించారు. పిల్లలు మత్తు పదార్థాలకు బానిసలైతే తమ దృష్టికి తేవాలని కోరారు. డ్రగ్స్‌కు దూరంగా ఉండండి, జీవితంలో సంతోషంగా ఉండండి అని అన్నారు.

# రుణమాఫీ.. మాకేది..?

- కొంతమందికి ఊరటటానిస్తే కొంతమందికి ఆందోళన
- గ్రీవెన్స్‌లో 3,224 ఫిర్యాదులు బ్యాంకులు,

అధికారుల చుట్టూ ప్రదక్షిణలు

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్



మెదక్ జిల్లాలో కొంతమందికి రైతు రుణమాఫీ సంతోషాన్నిస్తుంటే కొంతమందికి ఆందోళన కలిగిస్తుంది.ప్రభుత్వం మూడు విడతల్లో రూ. 2 లక్షల లోపు పంట రుణం తీసుకున్న రైతుల బ్యాంకు ఖాతాల్లో నగదు జమ చేసినట్లు ప్రకటించింది.కాని జిల్లాలో చాలా మంది రైతులకు వివిధ కారణాలతో రుణమాఫీ కాలేదు. అర్హులమైన తమకు ఎందుకు కాలేదని రైతులు కలెక్టరేట్, వ్యవసాయ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. వ్యవసాయ పనులన్నీ మానుకొని మండల కేంద్రాల్లో ఏర్పాటు చేసిన గ్రీవెన్స్‌లో విజ్ఞప్తులు అందిస్తున్నారు. మరికొందరు కలెక్టరేట్‌కు వెళ్లి సంబంధిత అధికారులకు వినతిపత్రాలు అందజేస్తున్నారు. మూడు విడతలు.. రూ. 631 కోట్లు జూలై 18వ తేదీన ప్రభుత్వం మొదటి విడత రుణమాఫీ ప్రకటించగా, జిల్లావ్యాప్తంగా 47,978 మంది రైతులకు రుణమాఫీ చేస్తూ వారి ఖాతాల్లో 238.81 కోట్లు జమ చేసింది.అయితే వివిధ కారణాలతో రుణమాఫీ జరగలేదని 388 మంది రైతులు ఫిర్యాదులు అందజేశారు. అలాగే రెండో విడత రూ.1.50 లక్షల రుణమాఫీ ప్రకటించి 21,517 మంది రైతుల ఖాతాల్లో 202.98 కోట్లు జమ చేసింది. రెండో విడతల్లో అధికారులకు వచ్చిన ఫిర్యాదులు కేవలం 74 మాత్రమే.మూడో విడత రూ.2 లక్షల వరకు జిల్లా వ్యాప్తంగా 12,306 రైతులకు రూ.157.35 కోట్లను వారి ఖాతాల్లో జమ చేసింది. ఇప్పటి వరకు మూడు విడతల్లో జిల్లా రైతులకు మొత్తం రూ.631.11 కోట్ల రుణమాఫీ అయింది.అయితే చాలా వరకు చిన్నచిన్న సాంకేతిక సమస్యలతో రైతులు దూరమయ్యారు. ప్రధానంగా ఆధార్‌కార్డులోని పేరు పట్టాదారు పాస్ పుస్తకంలోని పేరులో మార్పు ఉండడం.ఇలా అనేక కారణాలతో చాలా మంది రైతులు రుణమాఫీ పొందలేక పోతున్నారు.

## రుణమాఫీ కానీ రైతులు స్పెషల్ డ్రైవ్‌ను సద్వినియోగం చేసుకోవాలి

### వర్ధన్నపేట యూత్ కాంగ్రెస్ నాయకులు కుల్ల యాకాంతం

టైమ్స్ఆఫ్ వార్త-వర్ధన్నపేట:



అర్హత ఉండి, రుణమాఫీ కానీ రైతుల కోసం ప్రభుత్వం స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తుంది. రుణమాఫీ కాని రైతులు ఈ స్పెషల్ డ్రైవ్ ను సద్వినియోగం చేసుకోవాలని వర్ధన్నపేట యూత్ కాంగ్రెస్ నాయకులు కుల్ల యాకాంతం రైతులకు విజ్ఞప్తి చేశారు. ఈ స్పెషల్ డ్రైవ్ ద్వారా అధికారులు ఇంటింటికి వెళ్లి ఫిర్యాదులు స్వీకరిస్తారని తెలిపారు. ఆధార్ కార్డులో తప్పులుంటే ఓటర్, రేషన్ కార్డ్, డ్రైవింగ్ లైసెన్స్ అధికారులకు చూపించాలని, రేషన్ కార్డు లేకపోతే సర్వే నిర్వహిస్తారని, ఆధార్, బ్యాంక్ ఖాతాలో తేడాలుంటే పోర్టర్ లో సరి చేస్తారని అన్నారు. అసలు, వడ్డీ లెక్కలు సరిలేకపోతే అధికారులు దిద్దుబాటు చర్యలు చేపడతారని, రైతులు ఆందోళన పడాల్సిన అవసరం లేదని యూత్ కాంగ్రెస్ నాయకులు కుల్ల యాకాంతం తెలిపారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948189066